




PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 304, పేజీలు - 08

గురువారం, ఏప్రిల్ 23, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD







# కేసీఆర్, హరీష్ రావులకు హైకోర్టులో ఊరట

## ఘోష్ కమిషన్ రిపోర్టుపై కీలక తీర్పు

- కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశం
- నిబంధనలను ఘోష్ కమిషన్ పాటించలేదని కోర్టు స్పష్టీకరణ
- కేసీఆర్, హరీశ్‌తో పాటు ఇద్దరు ఐఏఎస్‌లు దాఖలు చేసిన పిటిషన్లపై కోర్టు తీర్పు
- కమిషన్‌ను ఏర్పాటు చేసే అధికారం ప్రభుత్వానికి ఉన్నా, నివేదిక ఆధారంగా చర్యలు చెల్లవని వ్యాఖ్య



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ హైకోర్టులో మాజీ సీఎం కేసీఆర్, హరీష్ రావులకు భారీ ఊరట కలిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణకు ఏర్పాటు చేసిన జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక తీర్పు వెలువరించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ చేపట్టిన పీసీ ఘోష్ కమిషన్ ఎలాంటి నిబంధనలు పాటించలేదని హైకోర్టు తెలిపింది. కనుక ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు చేపట్టవద్దని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.

### హైకోర్టును ఆశ్రయించిన కేసీఆర్, హరీష్ రావు, ఐఏఎస్‌లు

తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, అవకతవకలపై విచారణ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న జారీ చేసిన జీవో నంబర్ 6ను హైకోర్టులో సవాల్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు ఐఏఎస్ అధికారులు స్మితా సభర్వాల్, ఎస్.కె.జోషిలు విడివిడిగా పిటిషన్లు దాఖలు చేయడం తెలిసిందే.

ఈ పిటిషన్లపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం ఇప్పటికే విచారణ జరిపి మార్చి 12న తీర్పును రిజర్వు చేసింది. ఈ నెల 8వ తేదీనే వెల్లడించాల్సి ఉన్నప్పటికీ, తీర్పు కాపీ రెడీగా లేకపోవడం, ఇతర సాంకేతిక కారణాలతో ఏప్రిల్ 22కు తీర్పు వాయిదా వేశారు.

### నిబంధనలు పాటించని ఘోష్ కమిషన్

పీసీ ఘోష్ కమిషన్ విచారణ ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘన జరిగిందని, తమపై అభియోగాలు మోపే ముందు కనీసం తమ వాదనలను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషనర్లు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజాప్రయోజనాల పేరుతో ఇతరుల వ్యక్తిగత పరువు ప్రతిష్ఠలు దెబ్బతీయడం సరైనది కాదని పిటిషనర్ల తరపు న్యాయవాదులు హైకోర్టులో తమ వాదనలు వినిపించారు. దీనికి భిన్నంగా, ప్రభుత్వం తరపు న్యాయవాదులు వాదిస్తూ కాళేశ్వరం ప్రాజెక్టులో బ్యారేజీల వైఫల్యాలపై పూర్తిస్థాయి వాస్తవాలను వెలికితీసేందుకు, విస్తృత ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే ఈ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేశామని కోర్టుకు వివరించారు. ఇరు వైపుల వాదనలను విన్న ధర్మాసనం ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని, ఆ రిపోర్ట్ ఆధారంగా

2లో..

# చేపల కూరే ఎజెండా

## - బెంగాల్ ఎన్నికల ప్రచారంలో ఇదే హైలెట్





కోల్కతా (ప్రశ్న న్యూస్) పశ్చిమ బెంగాల్ ఎన్నికల ప్రచారం ప్రస్తుతం విభిన్న మలుపులు తిరుగుతోంది. అభివృద్ధి, అవినీతి వంటి అంశాల కంటే ఇప్పుడు అక్కడ చేపల కూర చుట్టూ రాజకీయం తిరగడం ఆసక్తికరంగా మారింది. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ, బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి విసిరిన చేపలు తినే సవాల్ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

### చేపల కూర చుట్టూ మొదలైన రాజకీయం

బెంగాల్ సంస్కృతిలో చేపలు ఒక విడదీయలేని భాగం. బెంగాలీలు కుల,మతాలకు అతీతంగా చేపలను తింటారు. అది వారికి వెజ్ లెక్క అనుకోవచ్చు.అయితే బీజేపీ అధికారంలోకి వస్తే ఆహారపు అలవాట్లపై దాడి చేస్తుందని చేపల్ని తిననీయరని

2లో..

## జస్టిస్ ఘోష్ రిపోర్టుపై

# ప్రభుత్వం తర్జన భర్జన

## - సుప్రీంకోర్టుకు వెళ్లడమా.? మళ్లీ కమిషన్ పని ప్రారంభించడమా?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై వెలువడిన హైకోర్టు తీర్పు తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనాన్ని సృష్టించింది. చట్టబద్ధతకూ, సహజ న్యాయసూత్రాలకూ మధ్య జరిగిన ఈ న్యాయపోరాటం ఇటు ప్రభుత్వానికి, అటు బీఆర్ఎస్ అగ్రనేతలకు చెరో సగం విజయాన్ని, చెరో సగం ఆందోళనను మిగిల్చింది. ఇప్పుడు ప్రభుత్వం ఏం చేయబోతోందన్నది ఆసక్తికరమైన అంశంగా మారింది.

### కేసీఆర్, హరీష్‌లకు ఊరట

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులపై ప్రభుత్వం తక్షణమే ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకుండా హైకోర్టు బ్రేక్ వేసింది. విచారణా చట్టం సెక్షన్ 8బి ప్రకారం, నివేదికలో ఎవరినైనా బాధ్యులుగా పేర్కొనే ముందు వారి వివరణ కోరడం తప్పనిసరి. అయితే, సదరు నిందితుల వాదన వినకుండానే దోషులుగా తేల్చడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ సాంకేతిక లోపం కారణంగా నివేదికలోని చర్యల భాగం ప్రస్తుతానికి అమలుకు వీలులేనిదిగా మారిపోయింది, ఇది బీఆర్ఎస్ అగ్రనేతలకు పెద్ద ఊరటనిచ్చింది.

### కమిషన్ ఏర్పాటు సబబే

ప్రభుత్వానికి ఈ తీర్పు కొంత మేర చేదును మిగిల్చినప్పటికీ, మరో కోణంలో చట్టబద్ధమైన విజయాన్ని అందించింది. కాళేశ్వరం అక్రమాలపై విచారణకు

2లో..

## తెలంగాణలో ఆరుగురు ఐపీఎస్‌లకు డీజీ హోదా

- పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలోని ఐపీఎస్ అధికారులకు పదోన్నతులు కల్పిస్తూ తెలంగాణ సర్కార్ నిర్ణయం వెలువరించింది. ఈ నేపథ్యంలోనే దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలోని ఆరుగురు సీనియర్ ఐపీఎస్‌లకు డీజీ హోదా కల్పించింది. ఆరుగురు సీనియర్ ఐపీఎస్ అధికారులకు డైరెక్టర్ జనరల్ (డీజీ)గా ప్రమోషన్ కల్పిస్తూ ఉత్తర్వులు వెలువరించింది. ఇక డీజీలుగా పదోన్నతి పొందిన వారిలో అదనపు డీజీలు మహేష్ భగవత్, స్వాతి లక్రా, వీవీ శ్రీనివాసరావు, చారు సిన్హా, అనిల్ కుమార్, వీసీ సజ్జనార్ ఉన్నారు. ప్రస్తుతం మహేష్ భగవత్ లా అండ్ ఆర్డర్ అదనపు డీజీగా కొనసాగుతున్నారు. అదే సమయంలో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతి లక్రా ఉన్నారు. ఇక తెలంగాణ

2లో..

## పిఠాపురం పరిణామాలపై

# చంద్రబాబు అసంతృప్తి

- టీడీపీ నేత వర్మ తీరుపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి
- టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లాకు ఫోన్ చేసి కీలక ఆదేశాలు
- బహిరంగ గొడవలు సరికాదని, క్రమశిక్షణ ముఖ్యమని హితవు



అమరావతి (ప్రశ్న న్యూస్) కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో టీడీపీ, జనసేన నేతల మధ్య తలెత్తిన ప్రోటోకాల్ వివాదంపై సీఎం నారా చంద్రబాబు నాయుడు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. పిఠాపురంలో మంగళవారం పాడా సమావేశం నిర్వహించారు. అయితే సమావేశం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో చంద్రబాబు ఫోటో లేకపోవటం కూటమి నేతల మధ్యన ఘర్షణకు దారి తీసిన సంగతి తెలిసిందే. చంద్రబాబు ఫోటో లేకపోవటంపై టీడీపీ ఇంఛార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ, టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలోనే జనసేన నేత పెండెం దొరబాబు జోక్యం చేసుకోవటంతో ఇద్దరి మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా దీనిపై నెట్టింట పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే పిఠాపురం వర్మ తీరుపై చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ అంశం గురించి టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌తో ఫోన్‌లో మాట్లాడిన చంద్రబాబు నాయుడు ప్రొటోకాల్ వివాదంపై సీరియస్

2లో..

# మరో సకల జనుల సమ్మె!

## - ప్రభుత్వానికి ఆర్టీసీ జేఏసీ హెచ్చరికలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో బస్సులు బంద్ అయ్యాయి. డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెతో బుధవారం ఉదయం బస్ డిపోల నుంచి బస్సులు బయటికి రాలేదు. మరోవైపు తాత్కాలిక డ్రైవర్, కండక్టర్లను విధుల్లోకి తీసుకుని బస్సులను నడిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆర్టీసీ సమ్మె చేస్తున్న జేఏసీ నేతలు హైదరాబాద్ గన్ పార్క్ వద్ద నివాళులు అర్పించారు. ఎన్నికల సందర్భంగా

2లో..

## ఎంవోయూలు వేగంగా అమలులోకి వచ్చేలా చూడాలి

### - కంపెనీల ఏర్పాటుకు వేగంగా అనుమతిలివ్వాలన్న సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం వివిధ వేదికలపై ప్రముఖ కంపెనీలతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాలు (ఎంవోయూ) వేగంగా అమల్లోకి వచ్చేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే భూముల కేటాయింపుతో పాటు ఇతర అనుమతులు ఇచ్చిన కంపెనీలు త్వరగా పనులు ప్రారంభించేలా చూడాలన్నారు. దావోస్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌తో పాటు ఇతర వేదికలపై వివిధ సంస్థలతో కుదుర్చుకున్న ఎంవోయూలపై పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ,

2లో..

## నెలలోగా వైద్య కళాశాలలు

# ప్రారంభించాలి

## - అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో పీపీపీ విధానంలో నిర్మించ తలపెట్టిన మెడికల్ కాలేజీల పనులు నెల రోజుల్లో ప్రారంభించేలా ఆయా సంస్థలకు అప్పగించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ముందుగా ఫేజ్-1లోని 4 మెడికల్ కాలేజీలు మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని పనులు మొదలు పెట్టాలని సూచించారు. ఫేజ్-2లో అమలాపురం, బాపట్ల, పెనుకొండ, నర్సీపట్నం, పాలకొల్లు, పార్వతీపురం మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పిల్లర్లతో ఏపీ స్టేట్ హెల్త్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీ 2026-31 త్వరలోనే తీసుకురావాలని నిర్దేశించారు. సచివాలయంలో సంజీవని ప్రాజెక్టు, పాపులేషన్ మేనేజ్మెంట్‌పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. వైద్యారోగ్య శాఖ, ఆర్థిక, స్వర్ణ

2లో..

## పీసీ ఘోష్ కమిషన్ కాదు

# పీసీసీ నివేదిక

## - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- ఈ తీర్పు ద్వారా కాంగ్రెస్ కుట్రలు కూలిపోయాయన్న కేటీఆర్
- హైకోర్టు తీర్పుతో తెలంగాణ ప్రజలు గెలిచారన్న కేటీఆర్
- భూమిపై గోదావరి పారినన్ని రోజులు కేసీఆర్ చరిత్రను ఎవరూ చెరపలేరని వ్యాఖ్య



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్‌పై దుష్ప్రచారం చేసిన వారి చెంప చెళ్లుమనిపించేలా హైకోర్టు తీర్పు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికపై బుధవారం హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, ఈ తీర్పు ద్వారా కూలింది కాళేశ్వరం కాదని, కాంగ్రెస్ చేసిన కుట్రలు అని వ్యాఖ్యానించారు. హైకోర్టు తీర్పుతో

2లో..

## హర్మూజ్‌పై పట్టు మాదేనన్న ట్రంప్

### - దిగ్బంధనాన్ని ఛేదించి 34 ఇరాన్ ట్యాంకర్లు ప్రయాణం



టెహ్రాన్ (ప్రశ్న న్యూస్) హర్మూజ్ జలసంధి తమ పూర్తి నియంత్రణలో ఉందని, ఇరాన్‌తో తుది ఒప్పందం కుదిరే వరకు సముద్ర దిగ్బంధం ఎత్తివేసేది లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధీమా వ్యక్తం చేశారు. ఈ దిగ్బంధం అద్భుత విజయం సాధించిందని ఆయన పేర్కొన్నారు. అయితే, వాస్తవ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని, అమెరికా ఆంక్షలను దాటుకుని ఇరాన్‌కు చెందిన డజన్ల కొద్దీ నౌకలు తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాయని అంతర్జాతీయ నివేదికలు చెబుతున్నాయి. ఫైనాన్షియల్ టైమ్స్ కథనం ప్రకారం ఈ నెల 13న

2లో..

# కేసీఆర్, హరీష్ రావులకు హైకోర్టులో ఊరట

ఎలాంటి చర్యలు చేపట్టవద్దని ఆదేశించింది.

### అభివృద్ధి చేయడమే మేం చేసిన తప్పా..

కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ పేరుతో ప్రభుత్వం తమను రాజకీయంగా వేధించేందుకే జస్టిస్ ఘోష్ కమిషన్‌ను అడ్డం పెట్టుకుందని మాజీ సీఎం కేసీఆర్ విమర్శించారు. అభివృద్ధి చేయడమే బీఆర్ఎస్ చేసిన తప్పా.. రైతులకు సాగునీళ్లు ఇవ్వాలని చూసినందుకు అవినీతి ఆరోపణలు చేయడం తగదన్నారు. ప్రాజెక్టులో చిన్న లోపాలు తలెత్తితే వాటిని సరిచేయడం మానేసి, మొత్తం ప్రాజెక్టే పనికిరాదని దుష్ప్రచారం చేయడం రాష్ట్ర ప్రయోజనాలకు, రైతులకు నష్టమని ఆయన మండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా విచారణ జరిపి తమ పరువు ప్రతిష్టలు దెబ్బతీయాలని ప్రయత్నిస్తూ చూస్తూ ఊరుకునేది లేదన్నారు.

### సీబీఐ విచారణకు రేవంత్ డిమాండ్

38 వేల కోట్లు కావాల్సిన ప్రాజెక్టును ఏరియా మార్చి, కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో బ్యారేజీలు కట్టి ఖర్చును 1 లక్షా 50 వేల కోట్లకు పెంచి కమీషన్లు తీసుకున్నారని, అవినీతికి పాల్పడ్డారని సీఎం రేవంత్ ఇటీవల ఆరోపించారు. ఈ కేసుకు సంబంధించి సీబీఐ దర్యాప్తు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని పలుమార్లు డిమాండ్ చేశారు.

# చేపల కూరే ఎజెండా

ఇతర పార్టీలు ముఖ్యంగా టీఎంసీ ప్రచారం చేస్తోంది. దీంతో బెంగాల్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న అస్సాం సీఎం హిమంత బిస్వా శర్మ మమతా బెనర్జీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఈ క్రమంలోనే ఆయన ఒక అడుగు ముందుకు వేసి, చేపల కూర తినడంలో మమతా దీదీకి, నాకు మధ్య పోటీ పెడితే నేనే గెలుస్తాను అంటూ సవాల్ విసిరారు. అస్సాం ప్రజలు కూడా బెంగాలీల కంటే ఎక్కువగా చేపలను ఇష్టపడతారు. నాకు వండటం, వడ్డించడం, తినడం మూడూ తెలుసు కానీ దీదీకి తెలియదని బిశ్వశర్మ విమర్శించారు.

### ఎన్నికల అస్త్రంగా ఆహారం

వెజిటేరియన్ వర్సెస్ నాన్-వెజిటేరియన్ అనే చర్చ బెంగాల్‌ను కుదిపేస్తోంది. బీజేపీని ఉత్తరాది పార్టీగా, శాఖాహార భావజాలాన్ని రుద్దే పార్టీగా టీఎంసీ చిత్రించే ప్రయత్నం చేయగా దానికి చెక్ పెట్టేందుకే హిమంత బిస్వా శర్మ ఈ చేపల సవాల్ ను తెరపైకి తెచ్చినట్లు కనిపిస్తోంది. తాము కూడా చేపలనుని ఇష్టపడతామని, బెంగాల్ ప్రజల అలవాట్లకు తాము దూరం కాదని చెప్పడం ద్వారా స్థానిక ఓటర్లను ఆకట్టుకోవాలన్నది బీజేపీ ప్లాన్. ఇప్పటికే స్థానిక బీజేపీ నేతలు ఇదే విషయాన్ని చెబుతూ తమతో పాటు చేపల్ని కూడా తీసుకెళ్తున్నారు.

### ఢిల్లీ నుంచి బెంగాల్ దాకా చర్చ

సోషల్ మీడియాలో నెటిజన్లు కూడా చేపల యుద్ధం పేరుతో మీమ్స్ షేర్ చేస్తున్నారు. సీరియస్ రాజకీయ అంశాల కంటే ఇలాంటి వినోదభరితమైన , సెంటిమెంట్ పరమైన అంశాలే ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేస్తాయని కొందరు అంచనా వేస్తున్నారు. మొత్తానికి బెంగాల్ ఎన్నికల బరిలో చేపల కూర ఒక శక్తివంతమైన రాజకీయ ఆయుధంగా మారింది. బెంగాలీలు ఈ వివాదాన్ని ఏ కోణంలో చూసి ఓట్లు వేస్తారో చూడాల్సి ఉంది.

# పిఠాపురం పరిణామాలపై చంద్రబాబు అసంతృప్తి

అయినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే పిఠాపురం వర్మ తీరును కూడా చంద్రబాబు తప్పుబట్టినట్లు సమాచారం. ఫ్లెక్సీలపై ఫోటోలు, ప్రోటోకాల్ పేరుతో గొడవలు సరికాదని ఏవైనా పొరబాట్లు జరిగి ఉంటే ప్రభుత్వం, పార్టీ అధిష్టానం దృష్టికి తేవాలని చంద్రబాబు సూచించినట్లు తెలిసింది.అలా కాకుండా ఇలా బహిరంగంగా ఘర్షణ పడటం వలన ఎలాంటి ఉపయోగం ఉండదని చంద్రబాబు సూచించినట్లు సమాచారం. అంతేకాకుండా ఇలాంటి ఘటనలు పార్టీ శ్రేణులకు తప్పుడు సంకేతాలు పంపిస్తాయని మరోసారి ఇలాంటివి జరగకుండా చూడాలని పల్లా శ్రీనివాసరావుకు చంద్రబాబు సూచించారు. పార్టీలో అంతర్గత క్రమశిక్షణ ముఖ్యమన్న చంద్రబాబు నాయుడు ఎస్వీఎస్ఎన్ వర్మకు తగిన సూచనలు చేయాలని పల్లా శ్రీనివాసరావును చంద్రబాబు ఆదేశించారు. మరోవైపు మంగళవారం నాటి ఎపిసోడ్ తర్వాత సోషల్ మీడియాలో టీడీపీ వర్సెస్ జనసేనగా పంచాయతీ తయారైంది. పెండెం దొరబాబుకు మద్దతుగా జనసేన కార్యకర్తలు, శ్రేణులు వర్మకు మద్దతుగా టీడీపీ శ్రేణులు పోస్టులు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఈ వ్యవహారానికి ఫుల్ స్టాప్ పెట్టాలనే ఉద్దేశంతో చంద్రబాబు స్పందించినట్లు సమాచారం

# తెలంగాణలో ఆరుగురు ఐపీఎస్‌లకు డీజీ హోదా

పోలీసు నియామక మండలి చైర్మన్‌గా వీవీ శ్రీనివాసరావు వ్యవహరిస్తున్నారు. మహిళా భద్రతా విభాగం, సీఐడీ, ఏసీబీ ఏడీజీగా చారు సిన్హా విధుల్లో ఉన్నారు. గ్రేహౌండ్స్ ఏడీజీగా అనిల్ కుమార్ కొనసాగుతున్నారు. ఇక ప్రస్తుతం హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా వీసీ సజ్జనార్ ఉన్నారు. ఈ ఆరుగురు ఐపీఎస్ అధికారులకు ప్రమోషన్లు లభించినప్పటికీ ఇప్పటికిప్పుడు వారి స్థానాలు మారడం లేదని ప్రభుత్వం తెలిపింది. పదోన్నతులు పొందినప్పటికీ తర్వాతి ఉత్తర్వులు వెలువరించే వరకు ఈ ఆరుగు ఐపీఎస్ అధికారులు ప్రస్తుతం ఉన్న బాధ్యతలనే నిర్వర్తించనున్నారు.

# జస్టిస్ ఘోష్ రిపోర్టుపై ప్రభుత్వం తర్జన భర్జన

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీఓ నంబర్ 6ను హైకోర్టు సమర్థించింది. కమిషన్ ఏర్పాటులో ఎటువంటి రాజ్యాంగ ఉల్లంఘనలు లేవని, అవకతవకలపై విచారణ జరిపే పూర్తి అధికారం ప్రభుత్వానికి ఉందని స్పష్టం చేసింది. దీనివల్ల కమిషన్ నిర్వహించిన విచారణ ప్రక్రియకు గుర్తింపు లభించినట్లయింది, ఇది భవిష్యత్తులో ప్రభుత్వం తీసుకునే తదుపరి చర్యలకు ఒక బలమైన పునాదిగా నిలుస్తుంది. విచారణ చట్టబద్ధతను కోర్టు అంగీకరించడం బీఆర్ఎస్ పార్టీకి ఆందోళన కలిగించే అంశం. మరోవైపు, అక్రమాలను నిరూపించే నివేదిక ఉన్నప్పటికీ, ప్రక్రియ లోపాల వల్ల రాజకీయంగా మైలేజ్ పొందలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతిబంధకంగా మారింది.

### సుప్రీంకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం

హైకోర్టు లేవనెత్తిన సాంకేతిక అంశాలపై వెనక్కి తగ్గకూడదని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. సాక్ష్యాధారాలతో కూడిన కమిషన్ నివేదికను కేవలం నోటీసుల కారణంతో పక్కన పెట్టడం సరికాదని న్యాయ నిపుణులతో ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. ఈ కారణంగా హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించుకుంది. కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంచారు.

### సవరణలతో కొత్త నివేదిక?

హైకోర్టు తీర్పుతో కేసీఆర్, హరీష్ రావులకు ముప్పు పూర్తిగా తొలగిపోయిందని భావించలేరని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఒకవేళ సుప్రీంకోర్టులో చుక్కెదురైతే, ప్రభుత్వం మరో వ్యూహాన్ని సిద్ధం చేస్తోంది. హైకోర్టు సూచించినట్లుగా నిందితులకు నోటీసులు ఇచ్చి, వారి వాదనలు విన్న తర్వాత సవరించిన నివేదికను సమర్పించేలా కమిషన్‌కు అదనపు గడువు ఇచ్చే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో విచారణ మళ్లీ మొదటికి వస్తుంది తప్ప, బాధ్యత నుండి తప్పించుకోవడం సాధ్యం కాదని ప్రభుత్వం గట్టిగా నమ్ముతోంది. ఈ న్యాయపోరాటం ఇప్పుడు అత్యంత ఉత్కంఠభరితమైన దశకు చేరుకుంది. తదుపరి పోరాటం ఢిల్లీలోని సుప్రీంకోర్టు వేదికగా సాగుతుందాన కొత్త నివేదిక రూపంలో రాష్ట్రంలోనే కొనసాగుతుందా అన్నది ప్రభుత్వ వ్యూహంపై ఆధారపడి ఉంటుంది.

# మరో సకల జనుల సమ్మె!

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకపోతే మరో సకల జనుల సమ్మెకు రెడీ అవుతామని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ ఈదురు వెంకన్న తీవ్ర హెచ్చరికలు చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ మినహా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలతోపాటు ఉద్యోగ, ప్రజా సంఘాలు కూడా ఈ ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపినట్లు చెప్పారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చి తమను చర్చలకు ఆహ్వానించాలని డిమాండ్ చేశారు. తాము లేవనెత్తిన సమస్యలు, చేస్తున్న డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఇప్పుడు చేస్తున్న సమ్మెను మరింత తీవ్ర స్థాయికి తీసుకెళ్తామని హెచ్చరించారు. తాము సమ్మె నోటీసు ఇచ్చినా డిమాండ్లను నెరవేర్చకుండా కేవలం కాలయాపన కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఐఏఎస్ అధికారుల కమిటీ వేసిందని విమర్శలు చేశారు. తమకు కమిటీ అవసరం లేదని వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని జేఏసీ ఛైర్మన్ డిమాండ్ చేశారు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛందంగా ఆర్టీసీ కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారని స్పష్టం చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులను విలీనం చేసే ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని ఈదురు వెంకన్న డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించే వరకూ సమ్మె ఆపేది లేదని స్పష్టం చేశారు. మందకృష్ణ మాదిగ, బీసీ సంఘం నేత ఆర్.కృష్ణయ్య తమ సమ్మెకు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. మరోవైపు ఆర్టీసీ సమ్మె కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించడంతో వారు భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు.

# హర్మూజ్‌పై పట్టు మాదేనన్న ట్రంప్

అమెరికా దిగ్బంధం విధించినప్పటి నుంచి ఇరాన్‌కు సంబంధమున్న కనీసం 34 ట్యాంకర్లు హర్మూజ్ జలసంధిని దాటాయి. వీటిలో 19 ట్యాంకర్లు గల్ఫ్ నుంచి బయటకు వెళ్లగా, మరో 15 గల్ఫ్‌లోకి ప్రవేశించాయి. బయటకు వెళ్లిన వాటిలో ఆరు నౌకలు సుమారు 10.7 మిలియన్ బ్యారెళ్ల ఇరాన్ ముడి చమురును రవాణా చేస్తున్నట్లు నిర్ధారణ అయింది. దీని ద్వారా ఇరాన్‌కు దాదాపు 910 మిలియన్ డాలర్ల ఆదాయం సమకూరినట్లు అంచనా. ఇప్పటివరకు అమెరికా దళాలు కేవలం ఒక కంటైనర్ షిప్‌ను అదుపులోకి తీసుకుని, 28 నౌకలను వెనక్కి పంపినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. అమెరికా నిఘా నుంచి తప్పించుకోవడానికి ఇరాన్ నౌకలు అత్యాధునిక పద్ధతులు వాడుతున్నాయి. 'డొరెనా' అనే ఇరాన్ సూపర్‌ట్యాంకర్ తన ఉనికిని, లొకేషన్‌ను తెలిపే ట్రాన్స్‌పాండర్‌ను ఆపివేసి జలసంధిని దాటింది. ఆ తర్వాత మలేషియా తీరంలో మరో నౌకలోకి చమురును మార్పిడి చేసి, దాని మూలాలను దాచిపెట్టే ప్రయత్నం చేసింది. గతంలో అమెరికా ఆంక్షలు ఎదుర్కొన్న 'మురళీకిషన్', 'అలీసియా' వంటి ట్యాంకర్లు కూడా ఈ దిగ్బంధనాన్ని దాటి గల్ఫ్‌లోకి ప్రవేశించాయి. మరోవైపు ఇరాన్ కూడా ప్రతివ్యూహాలు రచిస్తోంది. హర్మూజ్ జలసంధి నియంత్రణ తిరిగి తమ చేతికి వచ్చిందని, జలసంధి గుండా వెళ్లే ప్రతి నౌక తమ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ నేవీ అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసింది. పౌర నౌకలకు ప్రత్యేక మార్గాన్ని నిర్దేశిస్తూ, సైనిక నౌకల రాకపోకలను పూర్తిగా నిషేధించింది. ఇటీవల ఇరాన్ దళాలు ఫ్రాన్స్, భారత్‌కు చెందిన నౌకలపై కాల్పులు జరపడం ఉద్రిక్తతలను పెంచింది. ఈ పరిణామాలతో నౌకల యజమానులు ఆందోళన చెందుతున్నారు. ఇది ఒకవైపు అమెరికా, మరోవైపు ఇరాన్ విధించిన 'డబుల్ దిగ్బంధం'గా మారిందని వాపోతున్నారు.

# పీసీ ఘోష్ కమిషన్ కాదు పీసీసీ నివేదిక

ఈరోజు గెలిచింది తెలంగాణ ప్రజలు, రైతులు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కృషి చేసిన ఇంజినీర్లు అన్నారు. మూడేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై దుష్ప్రచారం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు తెలంగాణలో పారుతున్న ప్రతి నీటిబొట్టు కేసీఆర్ చేసిన కృషివల్లే వచ్చిందని అన్నారు. తెలంగాణ భూమిపై గోదావరి పారినన్ని రోజులు కేసీఆర్ చరిత్రను ఎవరూ చెరపలేరని అన్నారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన తీర్పుతో అందరికీ అసలు విషయం తెలిసిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు కచ్చితంగా వరప్రదాయిని అన్నారు. రూ.94 వేల కోట్లు ఖర్చయితే రూ.1 లక్ష కోట్లు అని ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం అంటే ఒక్క బ్యారేజీ కాదని, మూడు బ్యారేజీలు అని తెలిపారు. కాంగ్రెస్ చేసిన కుట్రల వల్ల మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని ఆరోపించారు. రాష్ట్రంలో చెక్ డ్యాంలు బాంబులు పెట్టి పేలుస్తుంటే కేంద్రం ఏం చేస్తోందని ప్రశ్నించారు.

# నెలలోగా వైద్య కళాశాలలు ప్రారంభించాలి

గ్రామ- స్వర్ణ వార్డు శాఖ, కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ఏపీ స్టేట్ హెల్త్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీలో భాగంగా మెడికల్ కాలేజీలు, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్, మెడ్ టెక్ ఉత్పాదనలు, స్టార్టప్-ఇన్నోవేషన్, మెడికల్ టూరిజం కింద ఇంటిగ్రేటెడ్ వెల్నెస్ ఫెసిలిటీస్ అందించడం, స్కిల్లింగ్, అమరావతి-వీఈఆర్‌లో మెడిసిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. అమరావతిలో నేచరోపతి సంస్థ కేంద్ర నెలకొల్పేలా ఆయుష్ శాఖ మంత్రిత్వ శాఖకు లేఖ రాయాలని నిర్దేశించారు. ప్రజలకు వైద్య ఖర్చులు భారం తగ్గించేలా ప్రివెంటివ్ హెల్త్ విధానం, సిటిజెన్ హెల్త్ స్క్రీనింగ్‌పై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.

### వ్యాధులు నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్

ఇందుకోసం పబ్లిక్ హెల్త్ డేటాను వినియోగించుకోవాలని సీఎం అన్నారు. సంజీవని ప్రాజెక్టు కింద ఇప్పటివరకు 1.08 లక్షల మందికి వైద్య సేవలు పొందారని, 2.8 లక్షల మందికి మందులు పంపిణీ చేయగా, 19 వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రాజెక్టు వేగంగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ సేవల్ని డిజిటలైజ్ చేసినా క్షేత్రస్థాయిలో సిబ్బంది ఆశించిన స్థాయిలో పనిచేయకుంటే ఫలితాలు రావని దీనిపై అధికారులు దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు. ప్రజారోగ్య రక్షణకు సంబంధించి ప్రచారం జరగడం లేదని ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్య సమస్యలు తగ్గించుకునేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. అనీమియా, డయాబెటిస్ వంటి వ్యాధులు నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉందన్నారు.

# ఎంవోయూలు వేగంగా అమలులోకి వచ్చేలా చూడాలి

పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బుధవారం రాత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు సంబంధించి పనులు ప్రారంభమైన కంపెనీలు అనుమతుల దశలో ఉన్న కంపెనీలు.. సాంకేతిక, ఇతర సమస్యలతో పనులు పెండింగ్‌లో ఉన్న సంస్థల వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు.

### పెట్టుబడులకు సంబంధించి అనుమతులు వేగంగా ఇవ్వాలి

ఫ్యూచర్ సిటీతో పాటు వివిధ ప్రాంతాల్లో ఆయా సంస్థకు కేటాయించిన భూములు, అక్కడి మార్కెట్ ధరలు, ఆయా కంపెనీలు చెల్లించేందుకు ఆసక్తి చూపుతున్న మొత్తాన్ని అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించారు. ప్రభుత్వ విధానం ప్రకారం క్యూర్, ఫ్యూర్, రేర్ ప్రాంతాల్లో ఆయా సంస్థలకు భూములు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. పెట్టుబడులకు సంబంధించిన అనుమతులు వేగంగా ఇవ్వాలని అదే సమయంలో ఆయా కంపెనీలు పనులు త్వరగా ప్రారంభించేలా ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. ఎంవోయూలు కుదుర్చుకున్న కంపెనీలకు కేటాయించాల్సిన భూములకు సంబంధించి పెండింగ్ భూసేకరణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కంపెనీలకు కల్పించాల్సిన సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలకు సంబంధించి వివరాలను ముందుగానే తెలుసుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు.

### మూడు విభాగాల్లో పెట్టుబడులు పట్టాలెక్కాలి

డాటా సెంటర్లకు ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసిన నీటిని వినియోగించుకునే అవకాశం ఉన్నందున అందుకు తగినవిధంగా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పెట్టుబడులుగా ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలను మూడు కేటగిరీలుగా విభజించాలని సీఎం సూచించారు. మల్టీనేషనల్, మార్కెట్‌లో పేరు ప్రతిష్టలున్న కంపెనీలకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి ఆయా సంస్థలు త్వరగా పనులు ప్రారంభించేలా చూడాలన్నారు. వేగంగా ఎదుగుతున్న కంపెనీలు, భవిష్యత్ లోనూ మంచి ప్రతిభ కనపర్చుతాయనుకునే సంస్థలకు తర్వాత ప్రాధాన్యం ఇవ్వాలని, మిగతా కంపెనీలను మూడో ప్రాధాన్యంగా ఎంచుకొని వాటి పెట్టుబడులు పట్టాలెక్కేలా ప్రేరణ కల్పించాలని సీఎం అధికారులకు సూచించారు. పెట్టుబడుల సాధనకు రాష్ట్రాల మధ్య ఉన్న పోటీతత్వాన్ని అధికారులు గుర్తించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. ఈ విషయంలో ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

### రియల్ టైం అప్డేట్ ఉండాలి

ఫ్యూచర్ సిటీలో కార్యాలయం పనులు త్వరగా పూర్తి చేసి అక్కడే ఎంవోయూల అమలు, పురోగతిపై నిరంతరం పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పనులు పూర్తయిన కంపెనీల ప్రతినిధులతో చర్చించి వాటి ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. ఎప్పుడెప్పుడు ఏ ఏ ఎంవోయూలు కుదుర్చుకున్నాం అవి ఏ స్థితిలో ఉన్నాయి, అమలుకు ఉన్న ఆటంకాలు, వాటి పెట్టుబడి కల్పించే ఉద్యోగాలు ఇలా ప్రతి అంశం సీఎంవో, ఆయా శాఖల మంత్రులు తెలుసుకునేలా డ్యాష్ బోర్డు ఏర్పాటు చేయాలని దానిలో రియల్ టైం అప్‌డేట్ ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

### పెట్టుబడులపై మానిటరింగ్ వ్యవస్థ ఏర్పాటు

పెట్టుబడులకు సంబంధించి ఒక పూర్తి స్థాయి మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఒక సీనియర్ ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో అది పని చేసేలా చూడాలన్నారు. టైర్ 2, టైర్ 3 సిటీల్లో ఏర్పాటు చేసిన ఐటీ టవర్లలో కొనసాగుతున్న కార్యకలాపాలపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఆయా టవర్లను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సీఎం సూచించారు. పరిశ్రమలు, ఐటీ రంగాలకు సంబంధించి జైకా నిధులతో చేపట్టనున్న పనులపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. ఆయా పనులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి.అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ కె.శశాంక, రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి భవేష్ మిశ్రా, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

### ఓల్డ్ సిటీలో మెట్రో పనులు

మరోవైపు హైదరాబాద్ ఓల్డ్ సిటీలో మెట్రో పనులకు సంబంధించి మిగిలిన కొంత భూ సేకరణను వేగంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పరిశ్రమల శాఖపై సమీక్షకు ముందు హైదరాబాద్ మెట్రో రైలు పనులపై సీఎం సమీక్షించారు. రెండేళ్లలోనే చాంద్రాయణగుట్ట వరకు మెట్రో రైలు పనులు పూర్తి కావాలని ఆదేశించారు. రెండో దశ మెట్రో అనుమతులు, బహదూర్‌గూడ వద్ద హైస్పీడ్ కారిడార్ వద్దకు మెట్రో విస్తరణ అంశాలపైనా చర్చించారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, మెట్రో సలహాదారు ఎన్.వి.ఎస్.రెడ్డి పాల్గొన్నారు

### జనాభా సంరక్షణ దిశగా అడుగులు

జనాభా నియంత్రణ నుంచి జనాభా సంరక్షణ దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 2.1 నుంచి 1.5కి తగ్గిందని, అత్యధికంగా కడప జిల్లాలో 1.99 ఫెర్టిలిటీ రేటు ఉంటే, అత్యల్పంగా 1.32 విశాఖపట్నంలో నమోదైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఫెర్టిలిటీ రేటు 2.1 లక్ష్యంగా ముందుకు వెళ్లాలని లక్ష్యం కన్నా 6 శాతం తక్కువలో ఉన్నామని సీఎం స్పష్టం చేశారు. తల్లికి వందనం పాపులేషన్ మేనేజ్మెంట్ కార్యక్రమంలో భాగమేనని చెప్పారు. మన దేశ కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని దీనిని కాపాడుకునేందుకు మైక్రో ఫ్యామిలీ సంస్కృతి విస్తరించకుండా చూడాలన్నారు. జనాభా నిర్వహణ అంశాన్ని కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చెప్పారు. పాపులేషన్ మేనేజ్మెంట్‌తో పాటు ప్రజారోగ్య రక్షణకు కార్యాచరణ చేపట్టాలన్నారు.సమతుల్య ఆహారం తీసుకోకపోవడం వల్ల ఎక్కువ మంది అనారోగ్యం పాలవుతున్నారని, పోషకాహారం-ప్రివెంటివ్ హెల్త్ పై దృష్టి పెట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఆయుర్వేద, నేచురోపతి చికిత్సా విధానాలను కూడా ప్రోత్సహించాలని సూచించారు. ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా ఆస్పత్రులకు వచ్చిన రోగులకు వారి రికార్డుల ఆధారంగా డైట్ ప్యాట్రన్, పోషకాహారం అందించాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

# రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

**కర్నూలు** కోసిగి మండలం తుమ్మిగనూరు గ్రామానికి చెందిన వారం చిన్న ఉసేని ( 28) అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. తన భార్యతో కలిసి మంత్రాలయం మండలం నారాయణపురం గ్రామానికి వెళ్లిన అనంతరం, కొంత పని నిమిత్తం తిరిగి తుమ్మిగనూరు గ్రామానికి వెళ్లిన వారం చిన్న ఉసేని, రాత్రి సమయంలో తిరిగి నారాయణపురం గ్రామానికి తన మోటార్ సైకిల్ పై బయలుదేరినాడు. ఈ క్రమంలో తుమ్మిగనూరు గ్రామం దాటి రాయచూర్ రెడ్డి పొలం సమీపంలో వెళ్తుండగా, హఠాత్తుగా ఒక కుక్క రోడ్డు మీదకు రావడంతో దానిని తప్పించబోయి మోటార్ సైకిల్‌పై అదుపు కోల్పోయి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ఆదోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి మృతిచెందినట్లు ప్రకటించారు. మృతుడి భార్య వారం లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోసిగి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, విచారణ చేపట్టి నట్లు ఎస్సై రమేష్ రెడ్డి తెలిపారు.

# శ్రీశైలం ఘాట్‌లో అదుపు తప్పిన బస్సులు..

- తప్పిన పెను ప్రమాదం - లోయలోకి దూసుకెళ్లి బస్సు బోల్తా..
- ప్రయాణికులకు గాయాలు - రెయిలింగ్‌ను ఢీకొట్టి నిలిచిన మరో బస్సు



దోర్నాల....మార్కాపురం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు శ్రీశైలం నుంచిదోర్నాల వైపు వస్తోంది. ఘాట్‌రోడ్డులో ఎదురొచ్చిన వాహనాలకు సైడిచ్చే క్రమంలో రోడ్డు మార్జిన్ దిగిం ది. అప్పటికే అక్కడ వర్షపు జల్లులుపడుతుండటంతోపాటు వేగం కారణంగా అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఇనుప రిటైనింగ్ వాల్‌ను దాటి లోయలోకి దూసుకెళ్లింది. అందులో ఉన్న 30మంది భయాందోళనతో కేకలు వేశారు. అయితే, ఆ ప్రాంతంలో పెద్ద పెద్ద చెట్లు ఉండడంతో వాటిని ఢీకొట్టి బస్సు నిలిచిపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. అదే సమయంలో ఆ బస్సు వెనుకవస్తున్న ఇంద్ర బస్సు కూడా వేగం అదుపు కాక రోడ్డు పక్కన ఉన్న రక్షణ ఇనుప కమ్మీలను ఢీకొట్టి నిలిచిపోయింది. అందులో ఉన్న 12 మంది భయాందోళనకు గురయ్యారు.

# కాలనీ అధ్యక్షుడు ఆత్మహత్య



**ఎల్బీనగర్** హయత్ నగర్ లక్ష్మీ ప్రియ కాలనీలో అదే కాలనీ అధ్యక్షుడు మధు ఆత్మహత్య చేసుకున్నాడు. ఓ చెక్ బౌన్స్ కేసులో పోలీసులు బోడ యాదగిరి అనే వ్యక్తి వేధించడంతో ఆత్మహత్య చేసుకున్నట్లు సూసైడ్ నోట్ రాసాడు. బెయిల్ వచ్చిందని చెప్పిన నకిరేకల్ లో ఓ ఫంక్షన్ నుండి పోలీసులు తీసుకొని రావడం తో ఆత్మహత్య చేసుకున్నాడు. తన చావుకు కారణం బోడ యాదగిరి ఆయన తమ్ముడు రమణ పోలీసులే కారణమని సూసైడ్ నోట్ లో పేర్కొన్నాడు. మృతుడి బంధువులు, స్థానికులు, యాదగిరి ఇంటి ముందు మృతదేహం వేసి ఆందోళన చేసారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినా యాదగిరి ఇంటికి చేరుకొని ధర్నా చేపట్టారు. మధు సూసైడ్ లెటర్ లో మరో ఇద్దరు పేర్లు కూడా రాసి ఆత్మహత్య చేసుకున్నాడు.

# ఉమెన్స్ పోలీస్ స్టేషన్లో లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మహిళా సీఐ, మహిళా ఎస్ఐ

**వికారాబాద్** ఉమెన్స్ పోలీస్ స్టేషన్లో కుటుంబ గొడవల నేపథ్యంలో ఇర్షాద్ అనే వ్యక్తిపై, ఆయన కుటుంబ సభ్యులపై 498ఏ కింద కేసు నమోదు చేసి, స్టేషన్ బెయిల్ ఇవ్వడానికి సీఐ, ఎస్ఐ అధికారిణులు లంచం డిమాండ్ చేసారు. ఇర్షాద్ కుటుంబసభ్యులకు ఆరుగురికి స్టేషన్ బెయిల్ ఇవ్వడానికి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున రూ.60,000 లంచం మహిళా పోలీస్ అధికారులు డిమాండ్ చేసారు. రూ.40,000 లంచం ఇవ్వడానికి ఒప్పందం జరిగి, రూ.20,000 సీఐకి, ఎస్ఐకి బాధితుడు ఇచ్చాడు. మిగతా రూ.20,000 విషయంలో బాధితుడు ఇర్షాద్ సమాచారం ఇవ్వడంతో సీఐ సరోజ, ఎస్ఐ రాణితో సహా మరో ముగ్గురిని అధికారులు ఆధారాలతో పట్టుకున్నారు.

# మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

**వరంగల్** మట్టెవాడ పరిధిలో నివాసం ఉంటూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మహిళా పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న సంగీత(33) ఆత్మహత్య చేసుకుంది. సోమవారం సీఎం బందోబస్తు విధులు ముగించుకుని మంగళవారం మట్టెవాడలోని నివాసానికి చేరుకుని ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పని చేసే చోట శ్రీధర్ అనే కానిస్టేబుల్ వేధింపులే ఆత్మహత్యకు కారణమని సూసైడ్ లెటర్ రాసింద. మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన
# అడ్వకేట్ సత్యనారాయణ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని బుధవారం లింగోజిగూడ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఖిల మైసమ్మ ఆలయ మాజీ చైర్మన్ కందికంటి శ్రీధర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ భేటీలో అడ్వకేట్ సత్యనారాయణ, బీరకాయల మధుసుధన్, అజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం స్థానిక అంశాలపై చర్చించారు.

## సాక్షి యాజమాన్యంపై కాపు సంఘాల ఆగ్రహం

### కుల విద్వేషాలను రెచ్చగొట్టే ప్రసారాలపై ఎస్పీకి ఫిర్యాదు



అమలాపురం (ప్రశ్న న్యూస్)కాపు కమ్మ సామాజిక వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా సాక్షి టీవీ ప్రసారం చేసిన కార్యక్రమంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, కాకినాడ అమలాపురం జిల్లాలకు చెందిన కాపు సంఘాల నాయకులు సంబంధిత జిల్లా ఎస్పీలకు అధికారికంగా ఫిర్యాదు సమర్పించారు. ఇటీవల సాక్షి టీవీలో ప్రసారమైన "కాపులను నరికేస్తాం,టిడిపి బుచ్చయ్య చౌదరి" అనే శీర్షికతో కూడిన వీడియోలో ఉద్దేశపూర్వకంగా కాపు సామాజిక వర్గాన్ని రెచ్చగొట్టేలా, కమ్మ-కాపు వర్గాల మధ్య వైరం పెంచేలా వ్యాఖ్యానాలు ప్రసారం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాజకీయ విమర్శల హద్దులు దాటి, సమాజంలో కులాల మధ్య ఉద్రిక్తతలు సృష్టించేలా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఈ ప్రసారం ఉందని వారు అభిప్రాయపడ్డారు. ప్రత్యేకంగా "స్వీయ రక్షణ", "ప్రత్యక్ష పోరాటం" వంటి పదజాలాన్ని ప్రోత్సహించేలా ప్రసారం చేయడం ద్వారా ప్రజలను హింస వైపు ప్రేరేపించే ప్రమాదం ఉందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి ప్రసారాలు మీడియా నైతిక విలువలకు విరుద్ధమేకాక, సమాజంలో సామరస్యాన్ని దెబ్బతీసే చర్యలుగా వారు అభివర్ణించారు. ఈ నేపథ్యంలో సాక్షి యాజమాన్యం సంబంధిత బాధ్యులపై చట్టప్రకారం కేసు నమోదు చేసి, సమగ్ర దర్యాప్తు చేపట్టాలని, కుల విద్వేషాలను రెచ్చగొట్టే ఆ వీడియోను తక్షణమే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ని కోరారు. సమాజంలో శాంతి, సామరస్యాలను కాపాడటం ప్రతి మీడియా సంస్థ బాధ్యత అని, బాధ్యతాయుత జర్నలిజాన్ని పాటించాలని వారు విజ్ఞప్తి చేశారు. కాపు సంఘాల నాయకులు ముమ్మిడి కోటేశ్వర్ రావు, కొండమూరు మెహర్ గంగాధర్, తొర్రేటి లక్ష్మీ నారాయణ, మునగాల చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు

## కాళేశ్వరం కమిషన్‌పై మండిపడ్డ వంటేరు ప్రతాప్ రెడ్డి

### - పీసీ ఘోష్ కమిషన్ నివేదికను చెత్తబుట్టలో వేయాలి



గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ )గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు పై పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీసీ ఘోష్ కమిషన్‌ను "ట్రాష్ కమిషన్, తప్పుల తడాఖా కమిషన్"గా అభివర్ణిస్తూ, ఆ నివేదికను చెత్తబుట్టలో వేయాల్సిందేనన్నారు. హైకోర్టు ఆ నివేదికపై చర్యలు నిలిపివేయడం కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెంపపెట్టులాంటిదని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యాలని, ప్రజలను మభ్యపెట్టేందుకే ఈ ప్రచారం జరుగుతోందని విమర్శించారు. తెలంగాణ హైకోర్టు తీర్పు యావత్ తెలంగాణ ప్రజల, ముఖ్యంగా రైతుల విజయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఎడారిగా ఉన్న స్థితి నుంచి సస్యశ్యామలం చేసిన నాయకుడు కేసీఆర్ అని పేర్కొంటూ, కాళేశ్వరం, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ వంటి ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించి రైతాంగాన్ని బలోపేతం చేశారని తెలిపారు. రైతుబంధు, రైతు బీమా, 24 గంటల విద్యుత్ వంటి పథకాల ద్వారా రైతులకు మద్దతు కల్పించారని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అబద్ధాల పునాదులపై ఏర్పడిందని ఆరోపిస్తూ, రెండున్నర సంవత్సరాల్లో సాగునీరు సరఫరాలో విఫలమైందని విమర్శించారు. కమిషన్లు, దర్యాప్తుల పేరుతో కాలయాపన చేయకుండా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధసు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగరావు, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, కౌన్సిలర్లు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతుల జీవిత కథతో
# 'ఫీచర్ ఫిల్మ్' షూటింగ్ ప్రారంభం





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రైతుల జీవితాలను ప్రతిబింబించే కథాంశంతో రూపొందుతున్న 'ఫ్యూచర్ ఫిల్మ్' చిత్రీకరణ గుంటూరుకు సమీపంలోని వింజనంపాడు గ్రామంలో ఘనంగా ప్రారంభమైంది. రైతుల జీవితం, వారు ఎదుర్కొనే కష్టాలు, సాధించే విజయాలు, అలాగే సమాజం రైతులకు ఎలా చేయూతనివ్వాలనే అంశాలను ప్రధానంగా తీసుకుని ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు చిత్ర దర్శకుడు సుధాకరరెడ్డి టి. తెలిపారు. గ్రామీణ జీవన విధానం, రైతుల బాధలు, వారి ఆశలు, ఆవేదనలను వాస్తవికంగా చూపించడమే ఈ సినిమా ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రైతు జీవితం కేవలం పంటలకే పరిమితం కాదని, అది కుటుంబం, సమాజం, ఆర్థిక వ్యవస్థతో ముడిపడి ఉన్న గొప్ప జీవన విధానమని ఈ చిత్రం ద్వారా తెలియజేయనున్నట్లు చెప్పారు. ఈ చిత్రానికి తొలి షెడ్యూల్‌ను గుంటూరు పరిసర ప్రాంతాల్లో, ముఖ్యంగా వింజనంపాడు గ్రామంలో చిత్రీకరిస్తుండగా, రెండో షెడ్యూల్‌ను విజయవాడ, అమరావతి ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు దర్శకుడు వెల్లడించారు. గ్రామీణ నేపథ్యంలో సహజత్వాన్ని ప్రతిబింబించేలా చిత్రీకరణ జరుపుతున్నామని, రైతుల జీవిత సత్యాలను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. తేజు ఫిలిమ్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రానికి ప్రముఖ అగ్రో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్ రావు బాల్గురి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. వ్యవసాయం, రైతుల సమస్యలపై అవగాహన కలిగించే కథను తెరపైకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు నిర్మాత పేర్కొన్నారు. రైతుల కష్టాలను సమాజానికి తెలియజేసే బాధ్యత సినిమా రంగానిదని భావించి ఈ ప్రాజెక్టును ప్రారంభించినట్లు చెప్పారు. ఈ చిత్రానికి జగపతి శ్రీనివాస్ మాటలు అందిస్తుండగా, దాసరి రవికుమార్ కెమెరామెన్ మరియు ఎడిటర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సహ నిర్మాతగా రాజశేఖర్ రెడ్డి డి. వ్యవహరిస్తున్నారు. ప్రచార బాధ్యతలను ఎస్.ఏ.టి. శ్రీధర్ పీఆర్‌వోగా నిర్వహిస్తున్నారు. బాబాయ్ మీడియా ఈ చిత్రానికి మీడియా భాగస్వామిగా వ్యవహరిస్తోంది. దర్శకుడు సుధాకరరెడ్డి మాట్లాడుతూ, రైతుల జీవితం ఆధారంగా ఇప్పటికే అనేక కథలు వచ్చినప్పటికీ, ఈ చిత్రం ప్రత్యేక సందేశంతో రూపొందుతుందని చెప్పారు. రైతు కేవలం అన్నదాత మాత్రమే కాదు, సమాజానికి వెన్నెముక అని తెలియజేసేలా కథను తీర్చిదిద్దామని పేర్కొన్నారు. రైతులు ఎదుర్కొనే సమస్యలు, వారి జీవితాల్లోని భావోద్వేగాలు, కుటుంబ పరిస్థితులు, విజయాలు ఇలాంటి అన్నీ అంశాలను ప్రేక్షకుల హృదయాలకు హత్తుకునేలా చూపించనున్నట్లు తెలిపారు. చిత్రబృందం త్వరలోనే షూటింగ్ పూర్తి చేసి సినిమాను విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ఈ చిత్రం రైతుల పట్ల సమాజంలో మరింత గౌరవ భావన పెంపొందించడమే కాకుండా, రైతులకు చేయూత ఇవ్వాలనే ఆలోచనను ప్రజల్లో కలిగిస్తుందని దర్శకుడు ఆశాభావం వ్యక్తం చేశారు.

గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ 'ఫ్యూచర్ ఫిల్మ్' ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదిస్తుందని చిత్రబృందం నమ్మకంగా ఉంది. రైతుల జీవితాలపై సందేశాత్మకంగా రూపొందుతున్న ఈ సినిమా ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటుందని, సమాజానికి ఒక మంచి సందేశాన్ని అందిస్తుందని వారు భావిస్తున్నారు.

## కాళేశ్వరం కేసులో కేసీఆర్,
## హరీష్ రావులకు హైకోర్టులో ఊరట

### - ఇది తెలంగాణ ప్రజల విజయం: ఎన్.సి. సంతోష్



గజ్వేల్,( ప్రశ్న న్యూస్ ) కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులకు హైకోర్టులో ఊరట లభించడంతో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎన్.సి. సంతోష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నిర్ణయం కేవలం బీఆర్ఎస్ పార్టీదే కాకుండా మొత్తం తెలంగాణ ప్రజల విజయమని పేర్కొన్నారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై స్పందించిన హైకోర్టు, ఆ నివేదిక ఆధారంగా ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పీసీ ఘోష్ కమిషన్ విచారణలో కనీస నిబంధనలు పాటించలేదని విమర్శించిన ఆయన, 2025 జూలైలో ప్రభుత్వం సమర్పించిన ఈ నివేదిక రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌పై బురదజల్లేందుకే కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారని, రాజకీయ కక్షతో ప్రాజెక్టు ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సత్యం ఎప్పుడూ గెలుస్తుందని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ సాధించిన ప్రగతిని ఎవరూ చెరిపివేయలేరని ఆయన స్పష్టం చేశారు.

## గజ్వేల్ మహిళా డిగ్రీ కళాశాలలో
## వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ




గజ్వేల్ (ప్రశ్న న్యూస్) గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం వార్షికోత్సవం ఘనంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వార్షిక నివేదికను చదివి వినిపించారు. కళాశాలకు 45 కంప్యూటర్లు, యూపీఎస్, రెండు ప్రొజెక్టర్లు సమకూర్చినట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ చైర్మన్ ఎస్. రాజమౌళి, డాక్టర్ శైలజ, డాక్టర్ నరేష్ బాబు, డాక్టర్ శ్రీధర్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పరమేశ్వర చారి, సామాజిక సేవకుడు టి. లక్ష్మణ్ విద్యార్థినులకు లక్ష్యం, ప్రవర్తన, సమాజం పట్ల బాధ్యతలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా బీఏ, బీకాం, బీఎస్సీ టాపర్లైన భానుజా, ఫిరదౌస్ బేగం, పల్లవి, సింధు, శబ్నం, శ్రావణి, శ్యామశ్రీ, భవాని, రచనలకు బంగారు పతకాలతో సత్కారం చేశారు. అలాగే ఎన్ఎస్ఎస్, సెల్ఫ్ డిఫెన్స్, కంప్యూటర్స్, వర్క్‌షాప్స్, క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల మ్యాగజైన్‌ను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థినులు నృత్యాలు, పాటలు, ఏకపాత్రాభినయాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కమలా క్రిస్టియాన, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉమారాణి, ఐక్యుఏసీ కోఆర్డినేటర్ ఎంఎం లక్ష్మి, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ శోభారాణి, తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

### - సారిక శ్రీనివాస్ రెడ్డి



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంతో పాటు మున్సిపాలిటీలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతోందన్నారు. ప్రతిపక్షాలు విమర్శలు తప్ప అభివృద్ధి కోసం ఏమీ చేయలేదని విమర్శించారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ గజ్వేల్‌లో రింగ్ రోడ్, సీసీ రోడ్లు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. గజ్వేల్‌కు కేటాయించిన నిధులు ఇతర నియోజకవర్గాలకు మళ్లించడంతో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. అండర్ డ్రైనేజీ పనులు పూర్తి కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గజ్వేల్‌కు అన్యాయం జరిగిందని పేర్కొంటూ, పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో బస్టాండ్ నిర్మాణంపై సందేహాలు వ్యక్తం చేశారు. పక్క నియోజకవర్గాల్లో వేగంగా పనులు పూర్తవుతుంటే, గజ్వేల్, ప్రజ్ఞాపూర్ బస్టాండ్‌లు సంవత్సరాలుగా పూర్తి కాకపోవడాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయిన నేపథ్యంలో అభివృద్ధి కోసం అవసరమైన నిధులు తీసుకురావడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని అన్నారు. ఇప్పటికైనా విమర్శలు మానుకొని అభివృద్ధి కోసం గజ్వేల్‌కు రావాలని కేసీఆర్‌ను కోరారు.

## కృష్ణ చైతన్య హాస్పిటల్‌పై దాడి

### - పోలీసుల నిర్లక్ష్యం పై పిర్యాదు

**గుంటూరు** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు స్వల్ప అస్వస్థత కారణంగా చిన్న శస్త్రచికిత్స జరిగింది. ఆయన వెంటనే కోలుకుని ప్రజలకు సేవ చేసేందుకు మరలా ప్రజల్లోకి వస్తున్నారని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని గ్రామ పంచాయితీ లను అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. వేసవి ఎద్దడిని తట్టుకునేందుకు అన్ని గ్రామాల్లో చెరువులను నింపే కార్యక్రమం చేపట్టారు. మిర్చియార్డు లో ఉన్న సమస్యలను నివారించేందుకు కొత్త పాలకవర్గం ఎన్నుకోవటం జరిగింది. ప్రతి సంవత్సరం కోటీ నలభై లక్షల మిర్చి టిక్కీలు యార్డుకు వస్తాయి. అయితే గన్నీ బ్యాగు కు నలభై రూపాయలు చేసి రైతులకు మేలు చేసే కార్యక్రమం చేసారని అన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు లోని కృష్ణ చైతన్య హాస్పిటల్ ను కొందరు దుండగులు దాడిచేసి విలువైన ఫర్నీచర్ లారీలో తరలించేందుకు పోయారు. ఆ సమయంలో నల్లపాడు సిఐ ఆపరిసరాల్లోనే ఉన్నారు. కానీ తేలిక పాటి సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కానీ అవినీతికి అలవాటుపడిన నల్లపాడు సిఐ బాధితుల్ని రాజీపడమని బెదిరిస్తున్నారు. నల్లపాడు సిఐ దాడులు చేసేవారికి కొమ్ముకాస్తూ తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించటం లేదని అన్నారు.

కృష్ణ చైతన్య హాస్పిటల్ డాక్టర్ గొర్రె శ్రీనివాసరావు మాట్లాడుతూ 19 వ తేదీన నలభై మంది దుండగులు మాస్క్ లు వేసుకొచ్చి హాస్పిటల్స్ ను ధ్వంసం చేశారు. బిల్డింగ్ ఓనర్లతో ఎగ్రిమెంట్ చేసుకున్నాము. కానీ వెంటనే ఖాళీ చేయాలని గొడవకు దిగారు. నేను వారికి ఎటువంటి చెక్కులు ఇవ్వలేదని అన్నారు జనసేన జిల్లా అధ్యక్షులుగాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మిర్చి యార్డు నూతన పాలక వర్గం మిర్చి తెచ్చే రైతులకు లబ్ది చేకూరేలా నిర్ణయం తీసుకున్నారు. ఒక్కో టిక్కీకి రైతులకు 40 రూపాయలు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన పాలక వర్గాన్ని అభినందిస్తున్నాము. అద్దెకు ఇచ్చిన వారు ఆసుపత్రిపై దాడి చేసి సామాన్లు అన్నీ లారీలో వేసుకు వెళ్ళటం దారుణం ఆసమయంలో ఆ ప్రాంతంలో తిరిగే సిఐ బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించారు. దీనిపై ఎస్పీ చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలి. లేకుంటే జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.

### నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయడమే
## కూటమి ప్రభుత్వం ధ్యేయం

### - గొట్టిపాటి రవి కుమార్, విద్యుత్ శాఖ మంత్రి

**సత్యవేడు** సత్యవేడు నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. రాచెర్లలో 220/132 కేవీ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిమూలం, ఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి మాట్లడుతూ 2019లో సబ్ స్టేషన్ ను ప్రారంభిస్తే.. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పూర్తి కాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాచెర్ల సబ్ స్టేషన్ ను పూర్తి చేశాం. రాచెర్ల సబ్ స్టేషన్ ద్వారా చుట్టుపక్కలున్న పరిశ్రమలకు లో ఓల్టేజ్ సమస్యలు ఉండవు. గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేయడమే కూటమి ప్రభుత్వం ధ్యేయం. రాష్ట్ర వ్యాప్తంగా రూ.6 వేల కోట్లతో నూతన సబ్ స్టేషన్ల నిర్మాణం జరుగుతోంది. పారిశ్రామికరంగానికి సరిపడా విద్యుత్ అందిస్తే... రాష్ట్రానికి పెద్ద ఎత్తును పెట్టుబడులను ఆకర్షించవచ్చు. ఎస్సీ,ఎస్టీలకు 2 కిలోవాట్ చెప్పున పీఎం సూర్యఘర్ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నాం . వచ్చే మూడు నెలల్లో 6 లక్షల పీఎం సూర్యఘర్ కనెక్షన్లు పూర్తి చేస్తామని అన్నారు.

## ఆర్టీసీ సమ్మెతో జిలాల్లో సమస్యలు

# తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) ఆర్టీసీ సమ్మె దృశ్య ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ .అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పని చేస్తాం అన్నారు.ప్రైవేట్ వాహనదారులు ఎక్కువ ఛార్జ్ చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.ఎమర్జెన్సీ అవసరాల కోసం కంట్రోల్ నంబర్ 9391942254 ఏర్పాటు చేశాం అని ,ఆర్టీసీ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి చేపట్టిన సమ్మె వల్ల జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు.సమ్మె తో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.జిల్లాలోని మెదక్, నర్సాపూర్ బస్ డిపోల నుంచి బస్సులు నడిపేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. మెదక్ నుంచి 100, నర్సాపూర్ నుంచి 34 బస్సులు నడుపుతున్నట్లు పేర్కొన్నారు.రెండు బస్ డిపోల పరిధిలో కొత్తగ కండక్టర్ లను నియమిస్తున్నం అని,అని అదే విధంగా గతంలో ఆర్టీసీ డ్రైవర్ ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారిని పరిశీలించి తీసుకుని వారి సేవలు వినియోగించుకుంటున్నం అన్నారు. పోలీస్ , రెవెన్యూ, రవాణా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ప్రైవేట్ స్కూల్స్, కంపెనీ ల వారిని సహకరించాలని కోరడం జరిగిందని వారి సహకారంతో ప్రజల అవసరాల మేరకు వారికి బస్ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఎమర్జెన్సీ అవసరాల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని అవసరం ఉన్నవారు 9391942254 నంబర్ లో సంప్రదించాలని కోరారు.ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని ఎవరైనా ప్రైవేట్ వాహనదారులు అధిక ఛార్జీ లు వసూలు చేస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య,డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) శివ్వంపేట్ మండలం లింగోజిగూడ తండా మరియు నర్సాపూర్ మండలం ఇబ్రాహీంబాద్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమలలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెల్పిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ గృహాలు నిరుపేదల స్వప్నాలని, ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి కోసం కలలు కంటున్న వారికి ఈ పథకం ద్వారా ఆ కల నెరవేరుతుందని పేర్కొన్నారు. పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, జిల్లా కార్యదర్శి రామ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్, యాద గౌడ్,శ్రీశైలం యాదవ్, మన్నే శ్రీనివాస్,శ్రీనివాస్ రెడ్డి,కిషన్ నాయక్,దాడిగా నరేష్,భీమ్,లక్ష్మణ్, అజ్మాత్,నాయకులు మరియు కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు..

# నిజాయితీ ఉంటే ముందుకు రండి

**- బీఆర్ఎస్ నాయకత్వానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవాల్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్ ) కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఎలాంటి అవినీతి జరగలేదని పదే పదే చెబుతున్న బీఆర్ఎస్ నాయకులు నిజంగా నిర్దోషులైతే, వెంటనే స్వయంగా సీబీఐ విచారణకు డిమాండ్ చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు.కాళేశ్వరం అంశంపై హైకోర్టు "క్లీన్ చీట్" ఇచ్చిందని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి తీవ్రంగా విమర్శించారు. నిజంగా ఎలాంటి అవకతవకలు జరగలేదంటే, స్వతంత్ర సంస్థ ద్వారా విచారణకు ఎందుకు వెనుకంజ వేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.విచారణ జరిగితే అసలు నిజాలు వెలుగులోకి వస్తాయనే భయంతోనే బీఆర్ఎస్ నాయకత్వం వెనుకడుగు వేస్తోందని, భారీ ఆర్థిక దోపిడీ, కమీషన్ల వ్యవహారం, కాంట్రాక్టుల లోపాలు అన్నీ బహిర్గతమవుతాయనే భయమే వారిని వెంటాడుతోందని మంత్రి అన్నారు. ఇదే భయంతో బీజేపీతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని, విచారణను తప్పించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆరోపించారు.వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ నాణ్యతపై ఇప్పటికే తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, మేడిగడ్డ వంటి కీలక నిర్మాణాలు కుంగిపోవడం, పంప్ హౌజ్‌లు దెబ్బతినడం వంటి సంఘటనలు యాదృచ్ఛికం కాదని స్పష్టం చేశారు. ఇవన్నీ ప్రాజెక్టులో జరిగిన పెద్ద ఎత్తున అవినీతికి నిదర్శనాలేనని పేర్కొన్నారు.ఆనాటి టీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమాల కారణంగానే కాళేశ్వరం ప్రాజెక్ట్ నాణ్యత దెబ్బతిందని, అదే విధంగా నిర్మించిన చెక్ డ్యాములు కూడా కుప్పకూలిన ఘటనలు ప్రజల ముందు ఉన్న వాస్తవాలేనని మంత్రి గుర్తు చేశారు. నిజం మీవైపు ఉంటే విచారణకు ముందుకు రావాలని లేకపోతే మీ భయం మీ తప్పును నిరూపిస్తుందన్నారు.

# మార్కెట్ "బోనులో ఎలుక" ఎటు చూసినా మేలక

- బోయిన్ పల్లి మార్కెట్ లో ఆడిందే ఆట,అడిగే వాడు లేడని,ఇక ఆడనివ్వను మీ దొంగాట: చైర్మన్ - తనకు దూరె సందు లేదు గానీ మెడకు రెండు,మూడు డోళ్లు అన్నట్ట ఉంది "39"లైసెన్స్ దారులు వేషాలు.
- మార్కెట్ సెక్రటరీ, చైర్మన్ రాబోయే సోమవారంతో సమస్యకు చెక్ పెట్టే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. - మార్కెటింగ్ డిపార్ట్మెంట్ జారీ చేసిన అలాటి తప్ప మరే లలాటిలు కన్పిస్తే కథ కంచికే.
- రియల్ ఓనర్ తప్ప,రింగ్ మాస్టర్లు ఉంటే "లైసెన్స్", తక్ పట్టి క్లోజ్.? - సోల్ట్ ప్రొపర్టర్ విధానంలో క్రయ విక్రయాలకు తావు లేదు
- రిజిస్ట్రేషన్ చేసుకున్నాం అంటూ దొబాయిస్తే కేసులు తప్పవని హెచ్చరిస్తున్న అధికారులు.? - లక్షలు పెట్టుబడి పెట్టిన కిరాయి దారులకు ఇక మార్కెట్ లో చుక్కలు తప్పవు. ఇదే వాస్తవమైతే లైసెన్స్ దారులు పై చర్యలు.
- పచ్చి కూరగాయల వెనుక పచ్చి మోసాలు, అధికారుల తనిఖీల్లో బయట పడుతున్న నిజాలు.






కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో అసలైన లైసెన్స్ దారులు గ్రౌండ్లో ఉండరు. నకిలీ నయా స్టైల్ తో కూరగాయల వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయ మార్కెటింగ్ డిపార్ట్మెంట్ అధికారులు జారీ చేసిన లైసెన్స్ దారులు నూటికి నలప్పై శాతమే బోయిన్ పల్లి మార్కెట్ గ్రౌండ్లో కనిపిస్తున్నారు.మిగితా వారు ఎటువంటి అధికారం లేకుండా నిత్యం దందా నిర్వహిస్తున్నారు.వీరికి మార్కెట్ సిబ్బంది చేదోడువాదోడుగా ఉంటూ వారి పబ్బం గడుపుకుంటూన్నారు.ఈ నేపథ్యంలో బోయిన్ పల్లి మార్కెట్ లో అసలు నకిలీని కనిపెట్టడంలో కమిటీ, మార్కెట్ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందుతున్నారు. మార్కెట్ గ్రౌండ్లో ఏం జరుగుతుందో అర్థం గాక మార్కెట్ యార్డు ఇన్చార్జ్, సెక్రటరీ తలలు పట్టుకుంటున్నారు. కానీ(చితాంబర రహస్యం )వాస్తవం కేవలం ఒకే ఒక్కడికే తెలుసు,ఆ వ్యక్తే బిడ్డింగ్ రాసే సూపర్వైజర్. అసలు చిట్టా ఈ మేధావి వద్దే ఉంటుంది. మార్కెట్లో ఎవ్వరైనానా తలకిందులు చేసి మొనగాడు, మార్కెట్ ఖజానాకు ఎసరు పెట్టే శ్రీమంతుడు.మార్కెట్లో ఎన్ని లైన్లు ఉంటాయో, ప్రతి లైన్ కి ఓ సూపర్వైజర్ ఉంటారు. వారిదే పైచేయి.లైసెన్స్ దారులు అయితే ఓ లెక్క, కిరాయి దారుడు అయితే మరో లెక్క, వాళ్ల వసూళ్లకు లెక్కా పత్రం ఉండదు.ప్రతి రోజు ఇదే తంతు.ఈ నేరాలను అరికట్టే అధికారులు నిర్లక్ష్యం వల్ల వీరి ఆగడాలు మితిమీరి పోతున్నాయి.

### మార్కెట్ యార్డ్ ఇంచార్జ్ నిర్లక్ష్యమే సమస్యలకు దారితీస్తుంది

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో యార్డ్ ఇంచార్జ్ సేవలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. ఇన్ని సమస్యలు తలెత్తడానికి కారణం ఆయన ఉదయం యార్డ్ లో ఏం జరుగుతుందో తెలుసుకోకపోవడం, గ్రౌండ్లో సిబ్బందితో పాటు కలిసి ప్రతి రోజూ పర్యటించాలి, అదే మార్కెట్ నియమం,కానీ ప్రస్తుతం బోయిన్ పల్లి మార్కెట్ లో లైసెన్స్ ముసుగులో జరుగుతున్న వ్యాపారం,ఇంత వరకు ఎవరు తప్పు పట్టలేదు. కారణం అందరూ ఒక్కటైయ్యారా లేక అస్మదీయుల వెనుక మరెవరైనా ఉన్నారా.

ఇది గతం అంటున్నారు కొత్తగా బాధ్యతలు చేపట్టిన సెక్రటరీ. ఇప్పుడు ఎవరైనా వ్యవసాయ మార్కెటింగ్ చట్టం ప్రకారమే వ్యాపార లావాదేవీలు నిర్వహించాలని ఆయన సూచించారు. అంతే గానీ సిఫార్సులు, కానుకలతో ఇబ్బందులు సృష్టిస్తే లైసెన్స్ కే ముప్పు.? ఇక అసలు విషయానికి వస్తే మునపేట్ లైన్లో జరుగుతున్న బాగోతం అంతా ఇంతా కాదు, త్వరలో వాస్తవాలు బయట పెడుతాం, నిజమైన లబ్ధిదారులతోనే వ్యాపారానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తామని బోయిన్ పల్లి మార్కెట్ సెక్రటరీ ఈ.వెంకటేశం గతంలో వెల్లడించిన విషయం విదితమే.

### "39"పై సెక్రటరీ సీరియస్

వ్యవసాయ మార్కెటింగ్ డిపార్ట్మెంట్ జారీ చేసిన లైసెన్స్ దారులు మాత్రమే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో వ్యాపారం చేయాలి.అంతేగానీ సంబంధం లేని వ్యక్తులు దందా చేస్తే,వారు ఎవరి సహాయ సహకారాలతో వ్యాపారం నిర్వహిస్తున్నారో వారి లైసెన్స్ కి ఎసరు తప్పదని హెచ్చరించారు.ఇక కిరాయి విషయానికి వస్తే అనుభవం లేని వ్యక్తులు చేసే వ్యాపారం రైతులకు కృత్రిమ ఇబ్బందులు తలెత్తుతాయి. ఉదాహరణకు అనుభవం లేని కూరగాయల వ్యాపారస్తులు అన్నదాతల పంట మార్కెట్ లో విక్రయిస్తున్న సమయంలో కాంటాలు,పట్టిలు,తక్ పట్టి విధానంలో లోపాలు ఉంటే సరిగ్గా రికార్డులు లేకపోయినా రైతులు ఫిర్యాదుతో లైసెన్స్ లు రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.ఇదే (బోయిన్ పల్లి మార్కెట్ లో)మార్కెట్ లో గతంలో హస్తినాకు చెందిన ఓ రైతు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన విషయం అందరికి తెలిసిందే.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని సెక్రటరీ ఈ. వెంకటేశం పేర్కొన్నారు. ఇది అందరి శ్రేయస్సు దృష్ట్యా చర్యలు మాత్రమే.

### బోయిన్ పల్లి మార్కెట్ లో విజిలెన్స్ అధికారులు తనిఖీలు

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో నిన్న బుధవారం మధ్యాహ్నం నుంచి వ్యవసాయ విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. బోయిన్ పల్లి మార్కెట్ పై పలువురు ఫిర్యాదులు చేయడంతో విజిలెన్స్ అధికారులు మొదటిగా "శీత లాజిస్టిక్స్ కంపెనీ"చెందిన పెట్రోల్ పెంపులో సోదాలు నిర్వహించారు.పెట్రోల్ బంక్ సిబ్బందిని ఎవరిది ఈ పంపు ? మీ యజమాని ఎవరు అంటూ ప్రశ్నించారు. 2)మన కూరగాయలు కేంద్రంలో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో పరిసరాలు శుభ్రంగా లేకపోవడం వల్ల ఆగ్రహం వ్యక్తంచేశారు. రికార్డులు పరిశీలించినట్లు విశ్వసనీయ సమాచారం. 3) మార్కెట్ లో ఉన్న క్యాంటిన్ సైతం వదలకుండా అక్కడ కూడా తనిఖీలు చేశారు. 4) బయో గ్యాస్ కేంద్రాన్ని కూడా వదలని విజిలెన్స్ అధికారులు.అనంతరం మార్కెట్ కార్యాలయంలో పలు కీలకమైన ఫైల్స్ ని తనిఖీలు చేసినట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక పౌరులు ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించినట్లు సమాచారం.? ఈ తనిఖీల్లో సుమారు ఏడు నుంచి తొమ్మిది మంది విజిలెన్స్ అధికారులు పాల్గొన్నట్లు సమాచారం.




# కో-ఆప్షన్ సభ్యుల నామినేషన్లకు ముగింపు

## - మొత్తం 22 దరఖాస్తులు రాక

**- వేములవాడ మున్సిపల్ కమీషనర్ : సంపత్**




వేములవాడ పురపాలక సంఘం కో-ఆప్షన్ సభ్యుల నామినేషన్ల దాఖలుకు బుధవారం చివరి రోజు కావడంతో మొత్తం 22 నామినేషన్లు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ సంపత్ తెలిపారు. ఇందులో 12 జనరల్ నామినేషన్లు కాగా, 10 మైనారిటీ విభాగానికి చెందినవి ఉన్నాయి.జనరల్ కేటగిరీలో వచ్చిన 12 నామినేషన్లలో 7 మహిళలు, 5 పురుషులు ఉన్నారు. అలాగే మైనారిటీ కేటగిరీలో 10 నామినేషన్లు నమోదు కాగా, అందులో 3 మహిళలు, 7 పురుషులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆయన వివరించారు.

## ఘనంగా ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయురాలు లక్ష్మి పదవి విరమణ కార్యక్రమం



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్ )** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగవరం గ్రామంలో ఉన్న జెడ్పీహెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న అవంగపురం లక్ష్మీదేవి పదవీ విరమణ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీఆర్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి,పీఆర్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్,పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి,వైస్ చైర్ పర్సన్ మేకల రజితదేవేందర్ రెడ్డిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అవంగపురం లక్ష్మీదేవి వ్యాయమ ఉపాధ్యాయురాలుగా పూడూరు,జీడిమెట్ల, శ్రీరంగవరం గ్రామాల్లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పనిచేశారని గుర్తు చేశారు.అదేవిధంగా ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరని తెలిపారు.వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పని చేస్తూ క్రీడల్లో ఎంతో మంది విద్యార్థులను జిల్లా,రాష్ట్ర స్థాయిలో ఎంపికయేందుకు కృషి చేశారని తెలిపారు.విద్యార్థులను శారీకంగా, మానసికంగా తయారు చేయడంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు లక్ష్మీదేవి కీలక పాత్ర పోషించారని కొనియాడారు.అనంతరం పలువురు ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పీఆర్ టీయూ మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రజిత,హెచ్ ఎం రాజశేఖర్,కౌన్సిలర్లు ఓం ప్రకాష్ గౌడ్,దాది నర్సింహా,చిన్నోళ్ల భాస్కర్,సద్ది సురేష్ రెడ్డి,పూర్వ విద్యార్థులు మాజీ సర్పంచ్ బాబు యాదవ్,శ్రీకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముక్కంటి భక్తులకు మజ్జిగ పంపిణీ

**- డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు**



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి ముక్కంటి క్షేత్రంలో ప్రముఖ సంఘ సేవకులు, మానవతావాది డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు తన ఉదారతను చాటుకున్నారు. ఎండ తీవ్రతతో అలమటిస్తున్న భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఆయన బుధవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయ పరిసరాల్లో భారీ ఎత్తున మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. వేసవి కాలం దృష్ట్యా సుదూర ప్రాంతాల నుండి స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులు ఎండ వేడికి ఇబ్బంది పడకూడదనే సంకల్పంతో డాక్టర్ కోటేశ్వరబాబు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆలయ నాలుగు ప్రవేశ ద్వారాల వద్ద ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి, సుమారు 500 మందికి పైగా భక్తులకు చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. భక్తులకు స్వయంగా మజ్జిగను అందజేస్తూ వారి దాహార్తిని తీర్చడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు మాట్లాడుతూ భక్తుల సేవలో పునీతులు కావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, మే మాసం చివరి వరకు ప్రతి శనివారం, ఆదివారం ముక్కంటి ఆలయం వద్ద నిరంతరాయంగా మజ్జిగ పంపిణీ చేస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు అనుచరులు, భక్తులు పాల్గొన్నారు.

## భూమిని కాపాడుకోవడం అందరి బాధ్యత: స్కౌట్స్ సందేశం



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) ప్రపంచ భూమి దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కసా గార్డెన్ డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కమిషనర్ టి. రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి జి. విజయ్ కుమార్ మాట్లాడుతూ భూమి మనకు జీవనాధారం అయిన నీరు, ఆహారం, వనరులను అందిస్తోందని తెలిపారు. అయితే ఆధునిక కాలంలో పెరుగుతున్న పర్యావరణ సంక్షోభం మానవాళికే కాకుండా భూమికే తీవ్రమైన ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ భూమి దినోత్సవం సందర్భంగా భూమి ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగాన్ని వ్యతిరేకిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతిజ్ఞ చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం మాధవి లత, యూత్ చైర్మన్ ఎస్.కె. అజరుద్దీన్, స్కౌట్ మాస్టర్లు వెంకటాద్రి, శ్రీహరి, గైడ్ కెప్టెన్ కుసుమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మె పట్ల శ్రీధర్ బాబు జోక్యం చేసుకోవాలి

**- శ్రీధర్ బాబు జోక్యం చేసుకుంటేనే సమ్మె విరమణ కానుందని.**

**- ఆర్టీసీ కార్మికులు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు**

**- బూడిద గణేష్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు.**





**మంథని ( ప్రశ్న న్యూస్)** ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు ఆర్టీసీ కార్మికులు రాష్ట్రవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది ఈరోజు మంథని ఆర్టీసీ డిపో కార్మికులు విధులు బహిష్కరించి గేట్ ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఆర్టీసీ కార్మికుల ఇతర సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిందని ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఉన్నారు కాబట్టి మంత్రి వెంటనే స్పందించి ఆర్టీసీ కార్మికుల సమ్మె విషయంలో జోక్యం చేసుకొని ఆర్టీసీ సంఘాల ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు అలాగే ఆర్టీసీ యాజమాన్యం సమ్మెను విచ్చినం చేయడానికి ప్రయత్నం చేస్తుందని శిక్షణలేని డ్రైవర్లతో బస్సులు నడిపించడం వల్ల బస్సులు ప్రమాదాలకు గురవుతున్నాయని అన్నారు రాష్ట్రంలో ఏ బస్సు ప్రమాదానికి గురైన ఆర్టీసీ యాజమాన్యం,ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు ఆర్టీసీ పెద్ద సంక్షేమ రంగమని గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణాలు చేస్తున్నారని ఇలాంటి సేవా రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల అందరి పైన ఉందని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేసి ఆర్టీసీని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్, ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

**- పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలి**

**- చొప్పదండి ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లాధ్యక్షులు : డాక్టర్ మేడిపల్లి సత్యం**

**- బోయినిపల్లి, తడగొండ గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** చొప్పదండి నియోజకవర్గం, బోయినిపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో, తడగొండ గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజకు ప్రభుత్వం కనీస మద్దతు ధర కల్పించేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాలలో పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరగాలని అధికారులకు సూచించారు. మధ్యవర్తులు లేకుండా రైతులకు నేరుగా లాభం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి అమ్ముకోవాలని, తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. కేంద్రాల్లో తాగునీరు,నీడ, తూకం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూసుకుంటామని హామీ ఇచ్చారు.రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని, వ్యవసాయ రంగ అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, తదితర పాలకవర్గం సభ్యులు,బోయినిపల్లి సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వెన్నెల రమణారెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల సేవతో తడగొండ ఆలయంలో

# గీతా శ్లోకాల గడియారం ఏర్పాటు

**- భగవద్గీతతో సమయాన్ని తెలియజేసే వినూత్న ప్రయత్నం**

**- గ్రామానికి చెందిన దాతల సౌజన్యంతో గడియారం ఏర్పాటు**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, తడగొండలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గంటకు భగవద్గీత శ్లోకాలతో సమయం తెలియజేసే ఆధునిక గడియారాన్ని ఆలయానికి బహూకరించారు.తడగొండ గ్రామానికి చెందిన బండారి మహేందర్,విలాసాగర్ వెంకటేష్,రంగు నరేష్, సావనపల్లి అనిల్,చిలివేరి నాగరాజు కలిసి ఈ గడియారాన్ని కొనుగోలు చేసి బుధవారం స్వామివారి సన్నిధిలో సమర్పించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు తమ కుటుంబాలపై ఎల్లప్పుడూ ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ మాల ధారణ స్వాములు బుర్ర రాజు,గోగూరి చంద్రారెడ్డి, ఉయ్యాల బాలరాజు,బొడ్డు రమేష్,బుర్ర కనుకయ్య, ముద్దాల రమేష్ తదితరులు పాల్గొన్నారు. భక్తుల ఈ వినూత్న కార్యక్రమంతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత మెరుగుపడనుంది.

## స్నేహితుడిపై దాడి చేసి హత్య. ఇద్దరికీ జీవిత ఖైదు

**- 30,000రూపాయల జరిమానా**

**- శిక్ష పడేందుకు కృషి చేసిన సిబ్బందిని అభినంధించిన**

**- జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు**




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) మెదక్ జిల్లా రామాయంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన స్నేహితుడి హత్య కేసులో ఇద్దరు నిందితులకు జిల్లా న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు చెరో రూ.15,000 చొప్పున జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, తెలిపారు. పూర్తి వివరాలు వెల్లడిస్తూ డి. ధర్మారం గ్రామానికి చెందిన నరేందర్ తన స్నేహితులైన పిట్ల పరుశురాములు, చెవిటోల్ల చంద్రంతో కలిసి తరచూ మద్యం సేవించేవాడు. ఈ క్రమంలో వారిమధ్య తలెత్తిన విభేదాలు తీవ్రమై, క్షణిక ఆవేశంలో నిందితులు నరేందర్ పై దాడి చేసి హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని చెక్ డ్యాంలో పడేసి ఘటనను దాచిపెట్టేందుకు ప్రయత్నించారు.ఈ ఘటన 2022 మే 4న వెలుగులోకి రావడంతో రామాయంపేట్ పోలీస్ స్టేషన్లో అప్పటి ఎస్ఐ రాజేష్ కేసు నమోదు చేశారు. దర్యాప్తు అధికారి చంద్రశేఖర్ రెడ్డి సంఘటనా స్థలంలో ఆధారాలు సేకరించి, సాక్షులను విచారించి నిందితులను అరెస్ట్ చేశారు. తదనంతరం పూర్తి స్థాయి దర్యాప్తు నిర్వహించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రస్తుత ఐఓ వెంకట రాజా గౌడ్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ వాదనలు వినిపించారు. సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి నీలిమ నిందితులు నేరం చేసినట్లు నిర్ధారించి ఇద్దరికీ జీవిత ఖైదుతో పాటు చెరో రూ.15,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు ఎస్పీ తెలిపారు.ఈ కేసులో కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ భూపాల్ సహకరించారు. నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేసిన పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం

**- బోయినిపల్లిలో దిష్టిబొమ్మ దహనం**

**- ఖర్గే వ్యాఖ్యలతో కాంగ్రెస్ అసలు స్వరూపం బహిర్గతమైంది**

**- భాజపా మండలాధ్యక్షులు : ఎడపల్లి పరశురాం**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీజేపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ని ఉగ్రవాదిగా అభివర్ణించడాన్ని ఖండిస్తూ, బోయినిపల్లి మండల కేంద్రంలో బుధవారం బీజేపీ నాయకులు ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు.బీజేపీ బోయినిపల్లి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా,మండల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎడపల్లి పరశురామ్ మాట్లాడుతూ, "ప్రపంచ దేశాలు విశ్వగురువుగా భారతదేశాన్ని నిలబెట్టాలనే లక్ష్యంతో పని చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ గారిని టెర్రరిస్టుగా అభివర్ణించడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. ఓట్ల కోసం ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదు" అని హెచ్చరించారు.ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దేశ ప్రజలందరినీ అవమానించినట్లేనని పేర్కొంటూ, ఖర్గే వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీజేపీ మండల శాఖ డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి,స్తంభంపల్లి గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు రాజూరి కిరణ్,భోగోజి గంగాధర్ చారి, మిరియాల శరత్ చంద్ర రెడ్డి, సారంపల్లి రాజు, పెంచాల మహేష్,రాజేంద్రప్రసాద్, రజనీకాంత్, రాచర్ల రాజేశం, సాయికుమార్, ప్రసాద్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాడిపశువుల యూనిట్ల కొరకు దరఖాస్తు

**- తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ సంస్థ**



**ధర్పల్లి (ప్రశ్న న్యూస్)** యస్ సి లు సబ్సిడీ రుణం పొందాలంటే ఈనెల 23వ తేదీ వరకు దరఖాస్తు మీ సేవలో అప్లై చేసుకోవాలి.తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ సంస్థ ఆధ్వర్యంలో పాడిపశువుల యూనిట్ల కొరకు దరఖాస్తు ఈనెల 23వ తేదీ వరకు చేసుకోవచ్చని ఎంపీడీవో లక్ష్మారెడ్డి బుధవారం సూచించారు.ఈ రుణం కావలసిన వారు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలి తర్వాత రెండు జిరాక్స్ కాపీలను ఎంపీడీవో కార్యాలయంలో ఇవ్వండి ఒక యూనిట్కు ధర రెండు లక్షల 40 వేలు,అయితే ఒక లక్ష నర మాఫీ మిగతాది 90వేలు బ్యాంకు రుణం గా ఇస్తుంది ఎస్సీ లందరూ ఈ స్కీం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మార్మిక శక్తుల మహాదేవి



నిర్మాతగా భారీ విజయాల్ని సొంతం చేసుకున్న ఎం.ఎస్.రాజు.. దర్శకుడిగా కూడా రాణిస్తున్నారు. తాజాగా ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న మిస్టిక్ డివైన్ థ్రిల్లర్ 'అగధ'. ఇటీవలే విడుదల చేసిన ఈ సినిమా ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన లభించింది. ఓ చీకటి గుహలో 12 చేతులతో కూడిన ఓ భారీ విగ్రహం ముందు విభిన్న వేషధారణలో నిలుచున్న ఓ అమ్మాయి ఎవరని ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. సోమవారం ఆ క్యారెక్టర్ గురించిన వివరాలను వెల్లడించారు. ఈ సినిమాలో కథానాయికగా కామాక్షి భాస్కర్ల నటిస్తున్నదని, మహాదేవిగా ఆమె పాత్ర కథాగమనంలో కీలకంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో కామాక్షి భాస్కర్ల నల్లరంగు చీరకట్టుకొని గంభీరంగా కనిపిస్తున్నది. సంప్రదాయం, అధ్యాత్మికత, మార్మికత కలబోతగా ఆమె పాత్ర భిన్న పార్శ్వాలో సాగుతుందని తెలిసింది. ఈ చిత్రానికి సంగీతం: మిక్కిన్ అరుల్ దేవ్, నిర్మాణ సంస్థ: శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్, నిర్మాత: కాశీ విశాలాక్షి బలుసు, రచన-దర్శకత్వం: ఎమ్మెస్ రాజు.

# తార ప్లేస్‌లో చందమామ?

కొన్ని పాత్రలకు ముందు ఒకర్ని అనుకోవడం.. తర్వాత ఆ స్థానాల్లో వేరొకరు వచ్చి చేరడం సినిమా పరిశ్రమలో కామన్. అగ్ర హీరో బాలకృష్ణ కథానాయకుడిగా మలినేని గోపీచంద్ తెరకెక్కిస్తున్న సినిమా విషయంలో ఇప్పుడు అదే జరిగిందట. ఈ సినిమాలో కథానాయికగా ముందు నయనతారను అనుకున్నారు. నయన్ కూడా ఓకే చెప్పింది. కానీ ఇప్పుడు అనుకోకుండా ఆ స్థానంలోకి కాజల్ అగర్వాల్ వచ్చి చేరిందట. వ్యక్తిగత కారణాల వల్ల ఆ సినిమా నుంచి నయన్ తప్పుకోవడంతో ఆ పాత్ర కాజల్‌ని వరించింది. అందుతున్న సమాచారం ప్రకారం నయన్ వదులుకున్నది సామాన్యమైన పాత్ర కాదట. బాలకృష్ణ పాత్రను ఢీకొట్టేంత శక్తివంతంగా ఆ పాత్ర ఉంటుందట. అలాంటి పాత్ర దక్కడం నిజంగా కాజల్ అదృష్టమే. బాలయ్యతో ఆల్రెడీ 'భగవం త్ కేసరి'లో కాజల్ నటించిన విషయం విదితమే.






# వేసవిలో పురుషః

పవన్‌కల్యాణ్ బత్తుల హీరోగా పరిచయం అవుతున్న కమర్షియల్ కామెడీ ఎంటర్‌టైనర్ 'పురుషః'. వీరు వులవల దర్శకుడు. బత్తుల కోటేశ్వరరావు నిర్మాత. సప్తగిరి, కసిరెడ్డి రాజ్‌కుమార్ కీలక పాత్రధారులు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచాయని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమా పోస్ట్‌ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరాయి.దమే నెలలో విడుదల కానున్న ఈ సినిమాలో వెన్నెల కిశోర్, రాయంచ కొక్కుర, విషిక, హాసిని, సుధీర్, అనంత్‌శ్రీరామ్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: సతీష్ ముత్యాల, సంగీతం: శ్రవణ్ భరద్వాజ్, సమర్పణ: సరస్వతి బత్తుల, నిర్మాణం: కల్యాణ్ ప్రొడక్షన్స్.

# టాలీవుడ్‌లో విషాదం..

## నిర్మాత త్రిపురనేని చిట్టిబాబు కన్నుమూత

ప్రముఖ సినీ నిర్మాత, నటుడు, రాజకీయ విశ్లేషకులు త్రిపురనేని చిట్టిబాబు (71) కన్నుమూశారు. గుండెపోటుతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన, మంగళవారం అర్ధరాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో టాలీవుడ్‌లో విషాదం నెలకొంది. కృష్ణా జిల్లా కాజా గ్రామానికి చెందిన చిట్టిబాబు అసలు పేరు వరప్రసాద్. ఆయన తండ్రి, ప్రముఖ నిర్మాత అయిన త్రిపురనేని మహారథి వారసత్వంగా సినీ రంగంలోకి ప్రవేశించారు. తొలినాళ్లలో ఆత్రేయ, అప్పలాచార్య వంటి దిగ్గజాల వద్ద రచనా విభాగంలో సహాయకుడిగా పనిచేశారు. ఆ తర్వాత 'సంతానం' సినిమాతో దర్శకుడిగా మారారు. చిట్టిబాబు తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో బహుముఖ ప్రజ్ఞ కనబరిచారు. 12 చిత్రాలకు దర్శకత్వం వహించగా, 49 సినిమాలకు కో-డైరెక్టర్‌గా వ్యవహరించారు. అంతేగాక సుమారు 30కి పైగా చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, హాస్యనటుడిగా ప్రేక్షకులను మెప్పించారు. నిర్మాతగానూ పలు చిత్రాలను నిర్మించారు. దివంగత నటి సౌందర్యను తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేసింది చిట్టిబాబే కావడం విశేషం. ఆయన మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.



# నవ్వించేందుకు మళ్లీ వస్తున్నారు



విశ్వక్‌సేన్ కథానాయకుడిగా తరుణ్‌భాస్కర్ దర్శకత్వంలో ఎనిమిదేండ్ల క్రితం వచ్చిన 'ఈ నగరానికి ఏమైంది' సినిమా ఎంతటి విజయాన్ని అందుకున్నదో తెలిసిందే. కల్ట్ కామెడీ మూవీగా ఆడియన్స్‌ని నుంచి కితాబులందుకున్న ఈ చిత్రానికి సీక్వెల్‌గా రాబోతున్న సినిమా 'ఈఎన్‌ఈ రిపీట్'. విశ్వక్‌సేన్, అభినవ్ గోమటం, వెంకటేశ్ కాకుమాను, శ్రీనాథ్ మాగంటి కలిసి నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నది. సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి నిర్మాతలు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ థాయిలాండ్‌లో జరుగుతున్నది. నెలరోజుల పాటు ఈ షెడ్యూల్ సాగుతుందని మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన స్టిల్‌లో వింటేజ్ కన్వర్టిబుల్ కారులో హాయిగా కూర్చుని, ఎంతో ఉత్సాహం కనిపిస్తున్న విశ్వక్, అభినవ్ గోమటం, వెంకటేశ్ కాకుమానులను చూడొచ్చు.ఈ చిత్రానికి కెమెరా: ఏజే ఆరోల్, సంగీతం: వివేక్ సాగర్.

# ప్రియాంక చోప్రా

# 'సిటాడెల్ 2' వచ్చేస్తోంది..




గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ప్రధాన పాత్రలో నటించిన యాక్షన్ సిరీస్ 'సిటాడెల్' రెండో సీజన్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ప్రైమ్ వీడియో శుభవార్త చెప్పింది. ఈ స్పై థ్రిల్లర్ సిరీస్ సీజన్ 2 విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. యాక్షన్ ప్యాక్డ్ ట్రైలర్‌ను విడుదల చేస్తూ, 2026 మే 6న అన్ని ఎపిసోడ్లను ఒకేసారి ఓటీటీలో రిలీజ్ చేయనున్నట్లు తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా 240కి పైగా దేశాల్లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. "కొత్త టీమ్. కొత్త మిషన్. సిటాడెల్ కొత్త సీజన్. మే 6న కేవలం ప్రైమ్ వీడియోలో" అంటూ మేకర్స్ సోషల్ మీడియాలో ఈ విషయాన్ని పంచుకున్నారు. మొదటి సీజన్ కథకు కొనసాగింపుగా సీజన్ 2 ఉండనుంది. శక్తివంతమైన కుటుంబాల అండతో నడిచే మాంటికోర్ అనే సంస్థ చేతిలో నాశనమైన 'సిటాడెల్' అనే గూఢచార సంస్థ ఏజెంట్ల కథే ఇది. మాంటికోర్ నుంచి కొత్త ముప్పు ఎదురవ్వడంతో, మాజీ ఏజెంట్లయిన మేసన్ కేన్ (రిచర్డ్ మ్యాడెన్), నదియా సిన్హ్ (ప్రియాంక చోప్రా), బెర్నార్డ్ ఓర్లిక్ (స్టాన్లీ టుస్సి) మళ్లీ రంగంలోకి దిగుతారు. ఈసారి మానవాళి భవిష్యత్తును మార్చేసే ఓ కుట్రను ఆపేందుకు, ప్రపంచవ్యాప్తంగా కొత్త ఏజెంట్లను నియమించుకుని ఒక టీమ్‌ను సిద్ధం చేసే మిషన్‌ను వీరు చేపడతారు. మొదటి సీజన్‌లో కనిపించిన లెస్లీ మ్యాన్‌విల్, యాష్లీ కమింగ్స్ వంటి వారు ఈ సీజన్‌లోనూ కొనసాగనున్నారు.

వీరితో పాటు మెర్లే డాండ్రిడ్జ్, గాబ్రియేల్ లియోన్ వంటి కొత్త నటీనటులు కూడా చేరారు. రూసో బ్రదర్స్‌కు చెందిన ఏజీబీవో, అమెజాన్ ఎంజీఎం స్టూడియోస్ ఈ సిరీస్‌ను నిర్మించాయి. డేవిడ్ వెయిల్ షోరన్నర్‌గా వ్యవహరిస్తున్నారు.

# హత్యలు చేయడం, సాక్షులను మాయం చేయడం వైసీపీకి వెన్నతో పెట్టిన విద్య

**- జగన్ రెడ్డి రక్త చరిత్ర రాజకీయాలకు మరో బీసీ బిడ్డ దస్తగిరి బలి**



మంగళగిరి (ప్రశ్న న్యూస్) గత మూడు రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే గుండె తరుక్కుపోతోందని, అధికారం కోసం జగన్మోహన్ రెడ్డి ఎంతటి దారుణానికైనా ఒడిగడతారని మరోసారి రుజువైందని బీసీ సంక్షేమ, చేనేత, టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి సవిత మండిపడ్డారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. పెద్ద దస్తగిరి ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా, ఆయన బినామీగా ఉన్న దస్తగిరిని ఈరోజు జగన్ రెడ్డి తన స్వార్థ ప్రయోజనాల కోసం బలి తీసుకున్నారు. తన అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికి, అధికారాన్ని నిలబెట్టుకోవడానికి జగన్ రెడ్డి సొంత మనుషులనే వాడుకుని వదిలేస్తారనే దానికి ఈ హత్యే నిదర్శనం. గతంలో తండ్రి శవం పక్కన ఉండగానే ముఖ్యమంత్రి కుర్చీ కోసం సంతకాలు చేయించుకున్న చరిత్ర జగన్ ది. గొడ్డలిపోటును గుండెపోటుగా చిత్రీకరించి సొంత బాబాయినే హతమార్చారు.

ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని చంపి 'డోర్ డెలివరీ' చేసిన అరాచకాన్ని రాష్ట్రం మర్చిపోలేదు. దళిత వ్యక్తి సింగయ్య కూడా జగన్ కారు కిందే బలైపోయారు. అమర్నాథ్ గౌడ్ నుంచి నేడు దస్తగిరి వరకు.. బీసీలను కేవలం తమ అక్రమాలకు వాడుకుని, అవసరం తీరాక అడ్డుతొలగించుకోవడం జగన్ రెడ్డికి అలవాటుగా మారిందని విమర్శించారు. నా సరే, కచ్చితంగా లోపలికి పంపిస్తాం. బీసీల రక్తం తాగే ఈ వైసీపీ రాక్షస రాజకీయాన్ని అంతం చేసే వరకు విశ్రమించేది లేదని మంత్రి హెచ్చరించారు.

# పార్కుల అభివృద్ధితో నగరానికి మరింత శోభ: ఎమ్మెల్సీ సోము వీర్రాజు

**- ఆరోగ్యకర నగర నిర్మాణమే లక్ష్యం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (ప్రశ్న న్యూస్ )నగర ప్రజలకు ఆరోగ్యంతో పాటు ఆహ్లాదాన్ని పంచేలా పార్కుల సుందరీకరణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్యాకేజీ-1 లో భాగంగా 10వ వార్డులో రూ. 28.50 లక్షలతో అభివృద్ధి పరిచిన ఫ్రూట్ పార్క్ (సాయిదీపిక నగర్ పార్కు)ను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, నగర కమిషనర్ రాహుల్ మీనాతో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కాసేపు సరదాగా గడిపారు. షటిల్ ఆడి అందరిలో ఉత్తేజాన్ని నింపారు. అనంతరం ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ చిన్న, పెద్ద అని తేడా లేకుండా అన్ని వయసుల వారిని అలరించే విధంగా ఈ ఫ్రూట్ థీమ్ పార్క్ ను తీర్చిదిద్ది నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ పార్కు సందర్శకులకు సరికొత్త వినోద అనుభవాన్ని అందించేలా రూపొందించబడిందని వెల్లడించారు. అలాగే పుష్కరాల నేపథ్యంలో నగర రూపురేఖలే మారిపోతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈఈ మదర్సా అలీ, ఏడీహెచ్ అనిత, డీఈ లోవరాజు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఘనంగా భాష్యకారుల సాత్తుమొర



తిరుపతి(ప్రశ్న న్యూస్) శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో శ్రీ భాష్యకారులు (శ్రీ రామానుజాచార్యులు) వారి సాత్తుమొర బుధవారం ఘనంగా నిర్వహించారు.
ఉదయం భాష్యకారుల వారు బంగారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారిని భాష్యకారుల సన్నిధికి తీసుకువచ్చి ఆస్థానం నిర్వహించారు. రాత్రి స్వామివారు, భాష్యకారుల వారు మాడ వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వాములు, ఆలయ డిప్యూటీ ఈవో వి.ఆర్. శాంతి, ఏఈవో నారాయణ చౌదరి, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ, అధికారులు, అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

# గిగ్ వర్కర్ల సంక్షేమానికి ప్రభుత్వం అండగా మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్కర్ల కుటుంబ సభ్యులకు కార్మిక గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి ఎక్స్‌గ్రేషియా చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం అర్ ఎఫ్ ) ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించారు.గిగ్ వర్కర్లు లోకుర్తి నరేష్, జీ. శ్యామ్ సుందర్ అహ్మద్ బిన్ అబ్దుల్ ఖాదర్ కుటుంబ సభ్యులకు మంత్రి స్వయంగా చెక్కులు అందజేశారు.సెక్రటేరియట్‌లోని తన ఛాంబర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులతో మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం గిగ్ వర్కర్లకు అండగా నిలుస్తూ అసెంబ్లీలో గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ చట్టాన్ని ఆమోదించిందని తెలిపారు. గిగ్ వర్కర్లకు ఇలాంటి రక్షణ, భద్రతా వలయం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కార్మిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ దాన కిషోర్, కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ ఈ. గంగాధర్, గిగ్ వర్కర్ల యూనియన్ నాయకుడు సలావుద్దీన్ మరియు ఇతరులు హాజరయ్యారు.

# ఇన్ఫ్రా స్ట్రక్చర్ క్యాపిటల్ వర్క్స్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్ )** రాష్ట్రంలో మూడు సంవత్సరాల క్రితం బ్రిడ్జిలు నిర్మించినప్పటికీ వాటికి అప్రోచ్ రోడ్లు నిర్మించకపోవడం మూలంగా అవి నిరూపయోగంగా ఉన్నాయి, సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న అప్రోచ్ రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన ఇన్ఫ్రా స్ట్రక్చర్ క్యాపిటల్ వర్క్స్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రులు, క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి అవసరమైన రూ.148 కోట్ల నిధుల విడుదలకు క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదం తెలిపిందని డిప్యూటీ సీఎం ప్రకటించారు. సరైన పద్ధతిలో ప్రతిపాదనలు పంపితే ఆమోదం తెలపడం, అమలు చేయడం సులభం అవుతుందని పనులు వేగవంతం అవుతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. నాణ్యతతో పనులు పూర్తి చేయడం వంటి అన్ని అంశాలను తాను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగంలో సరికొత్త ప్రయోగం: 'రివర్స్ టూరిజం'

**- ఆదివాసీలతో కలిసి బస్సుల్లో ప్రయాణించిన మంత్రి జూపల్లి**



ఉట్నూరు(ప్రశ్న న్యూస్) రాష్ట్ర పర్యాటక రంగ చరిత్రలో సరికొత్త ఒరవడికి నాంది పడింది. కేవలం నగరవాసులు ప్రకృతిని చూడటానికి పల్లెలకు వెళ్లడమే కాకుండా, అడవి బిడ్డలు సైతం ఆధునిక అభివృద్ధిని, చారిత్రక వైభవాన్ని కళ్లారా చూడాలన్న సంకల్పంతో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు 'రివర్స్ టూరిజం'కు శ్రీకారం చుట్టారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం గోండు గూడెంలో బుధవారం నిర్వహించిన 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్'ను మంత్రి జూపల్లి కృష్ణారావు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఆదివాసీలకు కొత్త అనుభవాలు ఇవ్వడం, నగర జీవన విధానం పరిచయం చేయడం, ఆత్మవిశ్వాసం పెంచడం, రెండు సంస్కృతుల మధ్య అవగాహన పెంచడం, సాంస్కృతిక మార్పిడి, అంతిమంగా ఆదివాసీల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే లక్ష్యంతో ఈ వినూత్న కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మట్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ కామ్డే పాల్గొన్నారు. వీరితో పాటు డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, ఆత్రం సుగుణ, కాంగ్రెస్ నాయకులు ఆత్రం సక్కు, సోయం బాపురావు, ఆడే గజేందర్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు స్వయం ఉపాధి కొరకే కుట్టుమిషన్ కేంద్రాలు

**- మహిళాభివృద్ధి శ్రీధర్ బాబు లక్ష్యం**
**- మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి.**



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని నియోజకవర్గ పరిధిలోని మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కుట్టు మిషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని గంగాపురి గ్రామంలో చైర్మన్ ముసుగుల సయేందర్ రెడ్డి తో కలిసి కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ప్రాంతాల్లోని మహిళలు ఉపాధి హామీ కోల్పోయిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మంత్రి శ్రీధర్ బాబు మహిళల కొరకు ఈ పథకం ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇందులో శిక్షణ పొందినవారికి రాబోయే రోజుల్లో చక్కటి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు కుట్టే అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు. మంథని మున్సిపల్ పరిధిలో మూడు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం అయిందని ఇందులో శిక్షణ తీసుకుంటున్నవారికి భోజన సౌకర్యంతో పాటు మధ్యాహ్నం టీ స్నాక్స్ కూడా అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, అలీప్ ఆధ్వర్యంలో మహిళల స్వావలంబన కొరకు ఈ పథకం ప్రవేశపెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, కౌన్సిలర్లు మారుపాక నిహారిక, పోతరవేణి రజిత, ఎరుకల స్రవంతి, జంబోజు శ్రీమతి,అలెప్ డైరెక్టర్ రమాదేవి, ఎంఎస్ఎంఈ తెప్పెల రజిత, వి దేవిక, సిఓ లావణ్య, ఆర్పి లు శ్యామల, స్రవంతి, లక్ష్మీదేవి కే రజిత లు పాల్గొన్నారు.

# ఆరుగాలం కష్టపడ్డ రైతును అగ్రభాగానా నిలుపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- మంథని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న**



**మంథని ( ప్రశ్న న్యూస్)** ఆరుగాలం కష్టపడి పంట సాగుచేసిన రైతును అగ్రభాగాన నిలుపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మంథని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ఖాన్ సాయిపేట్, వెంకటాపూర్, మల్లారం, స్వర్ణపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంథని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న సర్పంచులు మెరుగు సురేష్, తోటపల్లి పోచయ్య, పొట్ల లక్ష్మి(శ్రీకాంత్), గుమ్మడి సమ్మయ్య లతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంథని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్ని వర్గాల ప్రజలతో పాటు దేశానికి అన్నం పెట్టే రైతన్న కోసం దేశం గర్వించే రీతిలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి ఇబ్బంది పడకుండా ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, నాయకులు ఎలిగేటి నరేష్,దొరగోర్ల స్వప్న, రెండ్ల స్రవంతి - కృష్ణమూర్తి, కొండ మహేందర్, కుడుదుల సత్యనారాయణ, మహదేవ్, సంతోష్, కీర్తి సాయి, బెజ్జంకి చిన్న మల్లయ్య, మానేం రాజేందర్, లచ్చన్న, లింగయ్య, సుంకరి బాపు, పొట్ల రవి, కాశీపేట వెంకటస్వామి, రైతులు, ప్రజాప్రతినిధులు, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం కేసులో న్యాయం గెలిచింది

**- పీసీ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు తీర్పుకు హర్షం**
**- మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి**



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికకు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పును మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించడం న్యాయం గెలిచినట్లేనని పేర్కొన్నారు. కమిషన్ విచారణలో ప్రాథమిక న్యాయ నిబంధనలు పాటించలేదని కోర్టు స్పష్టం చేయడం ద్వారా ఆ నివేదికకు చట్టపరమైన బలం లేదని తేలిందన్నారు. ముఖ్యంగా సెక్షన్ 8 కింద సంబంధిత వ్యక్తులకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఆరోపణలు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించడం అత్యంత కీలక పరిణామమని తెలిపారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు పై రాజకీయ ఒత్తిడి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కమిషన్‌లను అడ్డంపెట్టుకుని వేధింపులకు పాల్పడిందని విమర్శించారు. అయితే న్యాయస్థానాలపై నమ్మకంతో పోరాడగా చివరకు నిజం గెలిచిందని అన్నారు.తెలంగాణ జీవధారగా భావించే కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు మాజీ మంత్రి హరీష్ రావు ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కక్షపూరితంగా వ్యవహరించాయని ఆరోపించారు. ప్రాజెక్టు మరమ్మతులను సకాలంలో చేపట్టకుండా దాదాపు రెండున్నరేళ్లు ఆలస్యం చేశారని, గత్యంతరం లేక ఇప్పుడు పనులు ప్రారంభిస్తున్నారని విమర్శించారు.కాళేశ్వరం అంశంలో కేసీఆర్ పై చేసిన ఆరోపణలు నిరాధారమని ఈ తీర్పుతో స్పష్టమైందని, కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీలకు ఈ తీర్పుతో కనువిప్పు కలగాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వేధింపులను పక్కన పెట్టి పాలనపై దృష్టి సారించి, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందనే విశ్వాసానికి ఈ హైకోర్టు తీర్పు నిదర్శనమని తెలిపారు.

# అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న పోలీసులు

## మేడిపల్లి పోలీసుల అరాచకం

- దళిత కుటుంబాలపై దుర్భాషలాడుతూ దాడులు చేసిన వైనం
- మల్కాజ్గిరి పోలీస్ కమిషనరేట్లో ఉద్యోగం చేస్తున్నానని సామాన్యులపై సంధ్య దౌర్జన్యం
- మల్కాజిగిరి కమిషనరేట్‌లో కానిస్టేబుల్ ల అధికారుల కలకలం

**మేడిపల్లి (ప్రశ్న న్యూస్)** మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్సై వీరబాబు తీరుపై న్యూ శ్రీరామ్ నగర్ కాలనీవాసుల నుండి తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న కానిస్టేబుల్ సంధ్య, ఆమె భర్త కానిస్టేబుల్ పాండు పార్కింగ్ విషయంలో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని స్థానికులు ఆరోపిస్తున్నారు. బస్తీ నివాసులను లక్ష్యంగా చేసుకుని దాడులకు







దిగుతూ, దళితులని కులం పేరుతో బూతు పదాలతో దూషించడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని బాధితులు వాపోతున్నారు.

### మైనర్ బాలుడిపై కిడ్నాప్ యత్నం ఆరోపణలు

అత్యంత సంచలనంగా మారిన అంశం ఏమిటంటే కమిషనరేట్ లో పనిచేస్తున్న సంధ్య ఫిర్యాదు నేపథ్యంలో ఒక మైనర్ బాలుడిని ప్రైవేట్ వాహనంలో కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించారని ఆరోపణలు రావడం. ఈ ఘటనలో ఎస్సై వీరబాబు, కానిస్టేబుల్ చారి పాత్రపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బాలుడిని కారులోకి బలవంతంగా ఎక్కించేందుకు యత్నించి, అతనిపై దాడికి పాల్పడ్డారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. దానితోపాటు అసభ్య పదజాలాలతో బాలుడిని దూషించారని స్థానికులు పేర్కొన్నారు.

### పోలీసులే భయంకరంగా మారారని బాధితుల ఆవేదన

"రక్షకులుగా ఉండాల్సిన పోలీసులు భక్షకుల్లా మారారు" అంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్తీలో నివసించే సాధారణ ప్రజలను బెదిరిస్తూ, మహిళలు, పిల్లల పట్ల కూడా అత్యంత భయంకరంగా, అనుచితంగా ప్రవర్తించారని ఆరోపిస్తున్నారు. సంఘటన సమయంలో బాలుడిని కొట్టడం, దళితులని బూతులు తిట్టడం వంటి ఘటనలు స్థానికులను షాక్‌కు గురి చేశాయి.

### ఫిర్యాదు స్వీకరించని పోలీసులు

ఈ ఘటనపై ఫిర్యాదు చేయడానికి రాత్రి సమయంలో స్టేషన్‌కు వెళ్లినప్పటికీ, ఎస్సై వీరబాబు ఫిర్యాదు స్వీకరించలేదని బాధితులు చెబుతున్నారు. "న్యాయం కోసం వెళితే మమ్మల్ని తిరస్కరించారు" అంటూ వారు వాపోయారు. ఇలాంటి కొంతమంది అధికారుల వలన పూర్తిస్థాయిలో పోలీస్ వ్యవస్థపై నమ్మకం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు అంటున్నారు.

### భయభ్రాంతులకు గురవుతున్న న్యూ శ్రీరామ్ నగర్ ప్రజలు..

న్యూ శ్రీరామ్ నగర్ ప్రాంతంలో నివసించే కానిస్టేబుల్ పాండు, అతని భార్య సంధ్య ఫిర్యాదుతో ఈ ఘటనలు మరింత



ముదిరాయని తెలుస్తోంది. దానితో పాండు సంధ్య అంటే బస్తీలో ఒక భయం ఏర్పడిందని బస్తీ వాళ్లను కొట్టడం, భయాందోళనకు గురి చేయడం అధికార దుర్వినియోగానికి పాల్పడడంతో పాటు వ్యక్తిగత ద్వేషంతో బస్తీ ప్రజలను టార్గెట్ చేసి పోలీసులను ఉపయోగించుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### కఠిన చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్

న్యూ శ్రీరామ్ నగర్ లో కమిషనరేట్ లో డ్యూటీ చేసే సంధ్య, ఆమె భర్త పాండు ఇద్దరు పోలీసు లు కావడంతో బస్తీ వాసులపై అధికార దుర్వినియోగానికి పాల్పడి మైనర్ బాలుని కిడ్నాప్ చేయడానికి ఎత్నించి, దాడులకు, దుర్భాషలకు కారణమైన ఈ ఘటనపై కమిషనర్ స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపి, దళితులైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కమిషనర్‌ను కోరుతున్నారు. ఎస్సై వీరబాబు, కానిస్టేబుల్ చారి, అలాగే సంధ్య,పాండు పై విచారణ జరిపి, అవసరమైతే ఉద్యోగాల నుంచి తొలగించాలని బస్తీ వాసులు కోరుతున్నారు.

దీశీఇ

బాధితులకు న్యాయం జరిగేనా.?

మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ అమానుషియమైన ఘటన పోలీస్ వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రజలకు రక్షణ కల్పించాల్సినవారే దౌర్జన్యానికి దిగితే సాధారణ ప్రజల పరిస్థితి ఏంటన్నది పెద్ద ప్రశ్నగా మారింది. ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కమిషనర్, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# సీజ్ చేసిన రేషన్ బియ్యం ప్రభుత్వ గోదాంలోకే వెళ్తున్నాయా.?

- రేషన్ బియ్యం దందాలో దాడులే డ్రామా.?
- నిర్వాహకులు రెండు రోజులకే మళ్లీ దర్జాగా అక్రమ వ్యాపారం
- జిల్లా సివిల్ సప్లై అధికారులకు ప్రతినెల వాటాలు ఉన్నాయా.?
- ప్రజల ఫిర్యాదు చేసిన పత్రికలో కథనాలు వచ్చిన అధికారుల మౌనం వెనక లంచాలేనా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారం మళ్లీ చర్చనీయాంశంగా మారింది. అధికారులు దాడులు చేసి పెద్ద మొత్తంలో బియ్యాన్ని స్వాధీనం చేసుకుంటున్నప్పటికీ, ఆ బియ్యం నిజంగా ప్రభుత్వ గోదాములకు చేరుతోందా.? లేక మళ్లీ మాఫియా చేతుల్లోకి వెళ్లిపోతుందా.? అనే అనుమానాలు ప్రజల్లో తీవ్రంగా వ్యక్తమవుతున్నాయి. ఇటీవల దాడుల తర్వాత అదే దందా మళ్లీ రెండు రోజులకే ప్రారంభం కావడం రాయపోల్ మండలం రామారం గ్రామంలో, మంగళపల్లి (బొంగులూరు గేట్), చంపాపేట, పెద్ద అంబర్పేట, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లో ఇటీవల ఒక్కో గోదాము పై దాడులు చేసి ఒక్క గోదాం నుండి దాదాపు పదిలక్షల రూపాయలకు పైగా విలువైన రేషన్ బియ్యం ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కానీ ఆశ్చర్యకరంగా దాడులు జరిగిన రెండు రోజులకే అదే ప్రాంతాల్లో మళ్లీ రేషన్ బియ్యం అక్రమ రవాణా మొదలు పెట్టే దర్జాగా నడిపిస్తున్నట్లు సమాచారం. ఇది సాధారణ విష? లేక దీని వెనుక మరేదైరేషన్ బియ్యం దందా: దాడులే డ్రామా? మాఫియా మళ్లీ ముంచెత్తుతున్నదే నిజమా?రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారం మళ్లీ చర్చనీయాంశంగా మారింది. అధికారులు దాడులు చేసి పెద్ద మొత్తంలో బియ్యాన్ని స్వాధీనం చేసుకుంటున్నప్పటికీ, ఆ బియ్యం నిజంగా ప్రభుత్వ గోదాములకు చేరుతోందా? లేక మళ్లీ మాఫియా చేతుల్లోకి వెళ్లిపోతుందా? అనే అనుమానాలు ప్రజల్లో తీవ్రంగా వ్యక్తమవుతున్నాయి. దాడుల తర్వాత అదే దందా మళ్లీ ప్రారంభంరాయపోల్ మండలం రామారం, మంగళపల్లి (బొంగులూరు గేట్), చంపాపేట, పెద్ద అంబర్పేట, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లో ఇటీవల పదిలక్షల రూపాయలకు పైగా విలువైన రేషన్ బియ్యం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కానీ ఆశ్చర్యకరంగా, దాడులు జరిగిన రెండు రోజులకే అదే ప్రాంతాల్లో మళ్లీ అక్రమ రవాణా మొదలవుతున్నట్లు సమాచారం. ఇది సాధారణ విషయం అసలే కాదు లేక దీని వెనుక అధికారులకు మరేదైనా డీల్ ఉందా.? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

### 'సీజ్' అయిన బియ్యం ఎక్కడికి.?

సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారుల
దాడుల్లో పట్టుబడిన బియ్యం గోదాములకు తరలించాల్సి ఉన్నప్పటికీ, ఆ ప్రక్రియలో పారదర్శకత పారదర్శక లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం, "సీజ్ చేసిన బియ్యం అక్కడే సెటిల్మెంట్ పేరుతో వదిలేస్తున్నారని అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలు నిజమైతే, ఇది అధికారుల అవినీతి కాకుండా ప్రభుత్వానికి భారీ నష్టం కలిగించే వ్యవహారంగా కలెక్టర్ ఉన్నత అధికారులు భావించి ఉద్యోగమును తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

### అధికారుల నిర్లక్ష్యమా.? లేక కుమ్మక్కా.?

తెలంగాణ వ్యాప్తరాలు దాదాపు 33 జిల్లాలలో ఈ రేషన్ బియ్యం అక్రమ రవాణా భారీ స్థాయిలో జరుగుతుందని సివిల్ సప్లై అధికారుల పాత్రపై కూడా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దాడులు చేసిన తర్వాత మళ్లీ పర్యవేక్షణ లేకపోవడం, యజమానులతో తాయిలాలు తీసుకోవడం, అధికారులు మాఫియాకు లొంగిపోవడంతో అదే నెట్‌వర్క్ తిరిగి యథావిధిగా కొనసాగడం చూసి "అధికారులు మాఫియాతో కుమ్మక్కయ్యారా.?" అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు నెలనెలా వాటాలు తీసుకుంటూ ఈ దందాను ప్రోత్సహిస్తున్నారనే గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి.

### ఒక్కసారి దాడి.. తర్వాత మౌనం?

ఒక్కసారి దాడి చేసి ఫోటోలు, వార్తలతో హడావుడి చేయడం తప్ప, తర్వాత ఎందుకు కఠిన చర్యలు ఉండడం లేదు.? దాడుల తర్వాత నిరంతర పర్యవేక్షణ ఉండాలి

కానీ కనీస పర్యవేక్షణ కూడా లేకపోతే మాఫియాకు ఇది ఒక బలంగా మారుతోంది. దానితో రెండు రోజులు ఆగి మళ్లీ ప్రారంభించడం సర్వసాధారణమైపోయింది, అధికారుల అవినీతితో ఈ పరిస్థితి మారిందనే విమర్శలు ఉన్నాయి.

### పునరావృతమవుతున్న అక్రమాలు

రేషన్ బియ్యం పేదలకు అందాల్సిన ప్రాథమిక హక్కు. అయితే అదే బియ్యం అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలించడం, బ్లాక్ మార్కెట్‌లో బహిరంగంగా అమ్మడం వంటివి నిరంతరం జరుగుతుండడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. దాడులు జరిగిన ప్రాంతాలే మళ్లీ బియ్యం సరఫరా అక్రమ రవాణా కేంద్రాలుగా మారడం చూస్తే, వ్యవస్థలో లోపం ఉందని స్పష్టమవుతోంది.

### కఠిన చర్యలు తప్పనిసరి తీసుకోవాల్సిందే..

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు స్పష్టంగా కోరుకుంటున్నది ఒక్కటే నిరంతర దాడులు చేయడం, నిర్వాహకులపై చట్టపైనమైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం, దాడుల్లో పట్టుబడిన బియ్యం వివరాలు, వాటి నిల్వ, తరలింపు పై ప్రజలకు సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఈ దందాలో పాల్గొనే అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### ప్రభుత్వం స్పందిస్తుందా.?

రేషన్ బియ్యం అక్రమ రవాణా కేవలం ఒక ప్రాంత సమస్య కాదు, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెద్ద మాఫియా నెట్‌వర్క్‌కు సంకేతం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి, స్వతంత్ర విచారణ జరిపించి నిజానిజాలు బయటపెట్టాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో, పేదల హక్కులపై జరుగుతున్న మాఫియా దోపిడీ ఎప్పటికీ ఆగదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## భక్తులకు మరింత మెరుగైన వసతి సదుపాయాలు : టిటిడి ఈవో ఎం. రవిచంద్ర

- భక్తుల అభిప్రాయాలతో సేవల మెరుగుదల



**తిరుపతి ( ప్రశ్న న్యూస్)** శ్రీవారి దర్శనార్థం తిరుమల, తిరుపతికి వచ్చే భక్తులకు మరింత మెరుగైన వసతి సదుపాయాలు కల్పించేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని టిటిడి ఈవో ఎం. రవిచంద్ర అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో బుధవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు సూచనలు చేశారు.ప్రతిరోజూ వేలాదిగా వచ్చే భక్తులకు ప్రస్తుత వసతి సదుపాయాలు సరిపోవడం లేదని, వాటిని విస్తరించేందుకు సమగ్ర అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని తెలిపారు. ముఖ్యంగా తిరుపతిలో వసతి సదుపాయాల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తిరుమలలో మాడవీధులు, ఆలయ పరిసరాలు మరియు ముఖ్య ప్రదేశాల్లో నిరంతరం నీటి పిచికారీ చేయాలని ఆదేశించారు.ఞభక్తుల నుండి అభిప్రాయాలు సేకరించి, వాటి ఆధారంగా సేవలను మరింత మెరుగుపరచాలని చెప్పారు. అన్ని ఆలయాల్లో క్యూఆర్ కోడ్ ద్వారా అభిప్రాయ సేకరణ చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో టిటిడి అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, జేఈవోలు వి.వీరబ్రహ్మం, డా.ఎం.శరత్, సివిఎస్వో , సీఈ టి వి సత్యనారాయణ, అడిషనల్ ఎఫ్.ఏ.సి.ఏ.వో రవిప్రసాద్, ఇంఛార్జి లా ఆఫీసర్ వెంకట సుబ్బానాయుడు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీపై 'ఉగ్రవాది' వ్యాఖ్య

- ఖర్గేకు ఈసీ నోటీసులు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 'ఉగ్రవాది' అని వ్యాఖ్యానించారన్న ఆరోపణలపై భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తీవ్రంగా స్పందించింది. ఈ వ్యాఖ్యలపై 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఖర్గేకు నోటీసులు జారీ చేసింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా, రాజకీయ గౌరవాన్ని దెబ్బతీసేలా ఈ వ్యాఖ్యలు ఉన్నాయని ఈసీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. బుధవారం కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, నిర్మలా సీతారామన్, అర్జున్ రామ్ మేఘ్వాల్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్‌తో కూడిన ఉన్నత స్థాయి బీజేపీ ప్రతినిధి బృందం ఎన్నికల సంఘాన్ని కలిసి ఖర్గే వ్యాఖ్యలపై ఫిర్యాదు చేసింది. ప్రధానిపై కాంగ్రెస్ అధ్యక్షుడు విషం చిమ్మే వ్యాఖ్యలు చేశారని, రాజకీయాల్లో హద్దులు మీరేవారికి ఒక హెచ్చరికగా నిలిచేలా ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, ప్రధానిపై ఖర్గే వాడిన భాష పట్ల బీజేపీ తీవ్ర ఆగ్రహంతో, విచారంతో ఉందని తెలిపారు. "ప్రధాని మోదీని 'ఉగ్రవాది' అని పిలవడం కేవలం ఒక వ్యాఖ్య కాదు, ఇది యావత్ దేశాన్ని అవమానించడమే. ఇలాంటి నీచమైన ప్రవర్తనను సహించలేం" అని ఆయన స్పష్టం చేశారు.

## భారత్‌ను తాకితే 'డాట్ డాట్ డాట్'

- పాక్‌కు రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పహల్గాం ఉగ్రదాడి జరిగి ఏడాది. పహల్గాం సమీపంలోని బైసరణ్ వ్యాలీలో పర్యాటకులపై జరిగిన ఘోర ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జర్మనీ పర్యటనలో ఉన్నప్పటికీ, అక్కడి నుంచే పాకిస్థాన్‌కు అత్యంత శక్తిమంతమైన హెచ్చరికలు జారీ చేశారు. "భారత్ తనంతట తానుగా ఎవరిపైనా దాడి చేయదు. కానీ మా పొరుగున ఒకే ఒక దేశం ఎప్పుడూ సమస్యలు సృష్టిస్తుంది. ఆ దేశం భారత్‌ను ప్రమాదంలో పడేయాలని చూస్తే మన ప్రతిస్పందన 'డాట్, డాట్, డాట్' స్థాయిలో ఉంటుంది" అంటూ పాక్ పేరు ఎత్తకుండానే రాజ్‌నాథ్ గట్టిగా హెచ్చరించారు.పహల్గాం దాడికి ప్రతీకారంగా గతేడాది మే నెలలో భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించి ఆయన ప్రస్తావించారు. ఆ ఆపరేషన్‌లో భాగంగా పాక్ భూభాగంలోని 9 ఉగ్రవాద శిబిరాలను, 11 వైమానిక స్థావరాలను మన సైన్యం ధ్వంసం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ ఇప్పుడు మన సైనిక శక్తి మరింత పెరిగిందని స్పష్టం చేశారు. ఇటీవల పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'కోల్‌కతాపై దాడి చేస్తాం' అంటూ చేసిన రెచ్చగొట్టే వ్యాఖ్యలపై కూడా రాజ్‌నాథ్ స్పందిస్తూ, భారత్ సార్వభౌమత్వానికి భంగం కలిగిస్తే తగిన బుద్ధి చెబుతామని పరోక్షంగా సమాధానమిచ్చారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588